Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో

ముఖ్యమంత్రి సహాయనిది సంజీవని లాంటిది: ఎమ్మెల్యే బడేటి చంటి

విజయవాడ Vijayawada

సంపుటి:14 | సంచిక:108 | గురువారం | సెప్టెంబరు 04, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.14 | Issue No.108 | Thursday | 04 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





# బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం

**❖ ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ ❖ ఆర్థిక వనరులు పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ ❖ 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు ❖ పంచాయతీ రికార్డుల ఆన్‌లైన్‌కు డిప్యూటీ సీఎం సూచన ❖ 2025-29 కాలానికి రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధి కా రులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీ లుగా విభజించాలని ఆదే శించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధ వారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

**స్థానిక సంస్థల స్వయం సమృద్ధే లక్ష్యంగా**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి.

మిగతా 2లో

# టెంపుల్ టౌన్స్ లో పెద్దఎత్తున హోమ్ స్టేలు

**❖ పర్యాటక కేంద్రాల్లో వేగంగా టెంట్ హౌస్ ప్రాజెక్టులు ❖ పర్యాటక బ్రాండింగ్ కు అరకు కాఫీ, కూచిపూడి, ఎర్రచందనం ఉత్పత్తులు, చేనేత ❖ రాజమండ్రిని స్పెషల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దేలా ప్రాజెక్టులు చేపట్టండి ❖ పర్యాటక శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ❖ రాష్ట్రపతి భవన్ లో ప్రదర్శనకు పురాతన తెలుగు తాళపత్ర గ్రంథాలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలను ప్రోత్సహించాలని, ముఖ్యంగా తిరుపతితో పాటు ఇతర ప్రముఖ దేవాలయాల పట్టణాల్లో వీటిపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కోనసీమలో గ్రామీణ వాతావరణం అనుభూతి చెందేలా హోమ్ స్టేలను అభివృద్ధి చేయాలని, ఎన్ఆర్ఐలు కూడా ఇందులో పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ హోమ్ స్టేలు అన్నీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా చూడాలన్నారు. బుధవారం సచివాలయంలో పర్యాటక శాఖపై సీఎం సమీక్షించారు. విశాఖ, విజయవాడ, అమరావతి, తిరుపతి, అనంతపురం, కర్నూలు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో నిరంతరం ఏదోక టూరిజం ఈవెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం గదుల నిర్మాణం, నూతన ప్రాజెక్టులు, పర్యాటక ఉత్సవాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించాలని సీఎం చెప్పారు.

మిగతా 2లో



## అమరావతిపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్న వారిని ప్రజలు క్షమించరు

**❖ అమరావతి చాలా సేఫ్ సిటీ...అమరావతి గ్రాఫిక్స్ అంటున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలి ❖ మార్చి నెలాఖరుకు అధికారులు,ఉద్యోగులకు భవనాలు సిద్ధం చేస్తాం ❖ రాజధానిలో పర్యటన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతి అత్యంత సురక్షితమైన రాజధాని అని మరోసారి స్పష్టం చేసిన మంత్రి నారాయణ..కొంతమంది పనిగట్టుకుని మరీ అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.అసలు అమరావతిలో ఎలాంటి పనులేమీ జరగడం లేదని, గ్రాఫిక్స్ మాత్రం చూపిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజలు క్షమించరని అన్నారు.ఇలా ప్రచారం చేస్తున్న వారు క్షేత్ర స్థాయికి వచ్చి పరిస్థితిని చూడాలని హితవు పలికారు.రాజధానిలోని నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ -1,టైప్ -2 భవనాలతో పాటు గ్రూప్ - డి ఉద్యోగుల భవనాలను మంత్రి నారాయణ పరిశీలించారు.ప్రస్తుతం పనులు ఏ దశలో ఉన్నాయని,ఎప్పటి వరకూ పూర్తవుతాయని,భ వనాలతో పాటు ఇతర మౌళిక వసతుల కల్పన ఎప్పటికి పూర్తవుతుందనే వివరాలను సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులను,కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.అమరావతి పనుల్లో ప్రస్తుతం 13వేల మంది ఉద్యోగులు,కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారు...అలాగే ప్రొక్లెయిన్లు,జేసీబీలు,ఇతర యంత్రాలు సుమారు 2500 వరకూ పనిచేస్తున్నాయి అని,వర్షాలు కూడా తగ్గడంతో పనులు తిరిగి ఊపందుకున్నాయని మంత్రి చెప్పారు.

## విక్టరీ పరేడ్‌లో రోబో తోడేళ్లను ప్రదర్శించిన చైనా

బీజింగ్ : బుధవారం (సెప్టెంబర్ 3) జరిగిన విక్టరీ పరేడ్‌లో చైనా సైనిక శక్తిని చాటింది. నేడు జరిగిన ఈ విక్టరీ పరేడ్‌లో చైనా రోబో తోడేళ్లను ప్రదర్శించి... సైనిక శక్తిలో అత్యాధునిక యంత్రాలతో మిగతా దేశాలకంటే ముందంజలో ఉన్నామని ప్రపంచానికి సంకేతాన్నిచ్చింది. ప్రధానంగా ఈ ప్రదర్శనతో అమెరికాకు గట్టి హెచ్చరికనే పంపింది. ఈ రోబో నాలుగు కాళ్లతో కుక్క ఆకారంలో కనిపించినప్పటికీ.. తోడేలు అని చైనా ప్రచారం చేసింది. ఈ రోబోలు సైనికులను భర్తీ చేయగలదు. యుద్ధంలో సైనికులకు బదులుగా రోబోలను ఉపయోగించే విధంగా ప్రాణ నష్టాన్ని నివారించేందుకు చైనా కొత్త ఆవిష్కరణ



కనిపెట్టింది. శత్రువుల్ని కచ్చితమైన లక్ష్యాలలో సమర్థవంతంగా మట్టుబెట్ట గలదని చైనా మీడియా ఆగస్టులోనే వెల్లడించింది. రోబో తోడేళ్లకు సంబంధించిన వీడియోను కూడా చైనా మీడియా షేర్ చేసింది. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయానికి గుర్తుగా చైనా ప్రతి ఏటా విక్టరీ పరేడ్‌ను నిర్వహిస్తోంది.



## పవన్ కళ్యాణ్ సేవలు రాష్టానికి ఎంతో అవసరం:మంత్రి సుభాష్

లోపలి పేజీలో



## జాతీయ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్న రాగిపాలెం విహాస్..

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి లోకేష్ శంకుస్థాపన

ప్రజాభూమిప్రతినిధి,తుళ్లూరు (గుంటూరు జిల్లా) :



రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం, స్మృతివనం, ఆడిటోరియం, మ్యూజియం నిర్మాణానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఇందుకు తుళ్లూరు – పెదపరిమి మధ్య బొమ్మలరోడ్డు వద్ద ప్రభుత్వం 6.8 ఎకరాలను కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం, పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములని, ఆయన త్యాగానికి గుర్తుగా ఈ పనులు చేపట్టామని తెలిపారు. పురపాలక శాఖ మంత్రి పి నారాయణ మాట్లాడుతూ శ్రీరాములు విగ్రహం, ఇతర నిర్మాణాలకు సిఆర్‌డిఎ సహకారం అందిస్తుందని, వచ్చే శ్రీరాములు జయంతి నాటికి విగ్రహం పూర్తి చేస్తే అమరావతిలో ఏర్పాటైన మొదటి విగ్రహంగా నిలుస్తుందని అన్నారు. మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న ఆలోచన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్‌కు రావడం గొప్ప విషయమన్నారు. టిజివి గ్రూప్ తరపున రూ. కోటి విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శ్రావణ్ కుమార్, కొలికిపూడి శ్రీనివాస్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ పాల్గొన్నారు.

## యూరియా కూడా ఇవ్వలేక పోతున్నారు: వైఎస్ జగన్

ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి:-



భవిష్యత్తుకు గ్యారంటీ ఓటేయాలని కోరిన కూట మి నాయకులు అధికారంలోకి రాగానే రైతులకు యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారని, అధ్వానంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారని వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మో హన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ రెండేళ్లపాటు రైతులకు వరుసగా ఎరువుల కష్టాలు వచ్చాయని తెలిపారు. క్యూలో నిలబడే దారుణ పరిస్థితిని సృష్టించారని పేర్కొన్నారు. ఉల్లి, చినీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబోమంటున్నారని అన్నారు. ఏటా ఎంత పరిమాణంలో ఎరువులు

మిగతా 2లో



## జిఎస్‌టి సంస్కరణలకి టిడిపి పూర్తి మద్దతు

న్యూఢిల్లీ : బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జిఎస్‌టి కౌన్సిల్ 56వ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. ఈ కౌన్సిల్‌లో జిఎస్‌టి సంస్కరణలపై చర్చించనున్నారు. ప్రధానంగా మానవ వినియోగ వస్తువులపై పడే పన్నుల రేట్లపైనా, వస్త్రాలు వంటి పలు రంగాలు, ఎంఎస్ఎంఇలపై పడు తున్న ఆర్థిక భారాన్ని తగ్గించే విషయాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాబోయే రెండు రోజుల్లో పన్నుల శ్లాబులను తగ్గించడంపై జిఎస్‌టి కౌన్సిల్‌లో చర్చించనున్నారు. ప్రధా నంగా 12 శాతం, 28 శాతం శ్లాబుల ను 5 శాతం, 18 శాతం తగ్గించడంపై చర్చ జరగ నుంది.

పొగాకు, అల్ట్రా లగ్జరీ వస్తువులతో సహా కొన్ని ఎంపిక చేసిన వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధిం చేలా కేంద్రం ప్రతిపాదించనుంది. 12 శాతం శ్లాబు కింద ఉన్న బట్టర్, ఫ్రూట్ జ్యూస్‌లు, డ్రైఫ్రూట్స్ వంటివి 99 శాతం వస్తువులు 5 శాతం కిందకు తెచ్చేలా కేంద్రం ప్రతిపాదించనుంది. 28 శాతం శ్లాబు కింద ఉన్న ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషన్‌లు, గూడ్స్ వస్తువు లైన సిమెంట్ ఇతర 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబుకి మార్చేలా నిర్మలా సీతారా మన్ ఈ కౌన్సిల్‌లో ప్రతిపాదించనుంది. కేంద్ర ప్రతిపాదనలకు ఎన్‌డిఏ భాగ స్వామ్య పార్టీ అయిన టిడిపి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాకు వెల్లడించారు.మరోవైపు ప్రతిపక్షాలిత రాష్ట్రాల కు అందా ల్సిన నిధులపైన, ఆదాయాలపైన, జిఎస్‌టి రేటు సంస్కరణలపైన వారు లేవనెత్తాల్సిన అంశాలపై హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తెలం గాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు కౌన్సిల్ సమావేశానికి ముందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిఎస్‌టి రేటు సంస్కరణ ప్రతిపాదన అమలు చేస్తే.. తమ రాష్ట్రం రెండు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని నష్టపోవాల్సి వస్తుందని జార్ఖండ్ ఆర్థికమంత్రి రాధాకృష్ణ కిషోర్ మీడియాకు వెల్లడించారు.

# ఇంటి ముంగిటకే చేనేత వస్త్రాలు.. నేతన్నలకు 365 రోజుల ఉపాధే లక్ష్యం : మంత్రి సవిత

**❖ ఈ కామర్స్ లోకి అడుగుపెట్టిన ఆప్కో ❖ అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ సంస్థలతో అనుసంధానం ❖ సంప్రదాయ వస్త్రాలతో పాటు రెడీమేడ్ చేనేత దుస్తుల అమ్మకం ❖ నేరుగా వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ ❖ యువతకు ఆకట్టుకునేలా రెడీమేడ్ చేనేత దుస్తులు ❖ రోజు రోజుకూ పెరుగుతున్న చేనేత వస్త్రాల వినియోగం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



అమరావతి,సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైంది. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ ప్రభుత్వం

మిగతా 2లో..

# బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం

మొదటిపేజీ తరువాయి

పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి.

నిధులు తీసుకోవడంతో పాటు, వాటిని సద్విని యోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్య క్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థవంతంగా పని చేస్తే. .. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లోనూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలి.' అన్నారు.

**ఆదాయాలు-బకాయిల లెక్కలు తేల్చండి: డెప్యూటీ సీఎం**

2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశించారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.

**స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్-రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదిక**

ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు ఉంటుందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లుగా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది.

**విద్యుత్ బిల్లులు చెల్లించని గత ప్రభుత్వం**

జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు ఉన్నాయి.

గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లుగా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంటి ముంగిటకే చేనేత వస్త్రాలు..

మొదటిపేజీ తరువాయి

సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోంది. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచింది. చేనేత వస్త్రాల డోర్ డెలివరీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ కామర్స్ లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతో పాటు రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్ లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది. ఈ కామర్స్ కు 40 ఆప్కో షో రూమ్ ల అనుసంధానం రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంతో పాటు దేశ వ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, టెక్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షో రూమ్ లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఆన్ లైన్ లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థలకు ఈ 40 ఆప్కో షో రూమ్ లను అనుసంధానం చేసింది. నూతన డిజైన్లతో చేనేత రెడీమేడ్ దుస్తులు చేనేత అనగానే అందరికీ గుర్తుకొచ్చేది చీరలు, తువాళ్లు, లుంగీలు, దుప్పట్లు, షర్ట్ బిట్లు. ప్రస్తుత తరం అభిరుచులకు అనుగుణంగా, అన్ని వర్గాల వారికి నచ్చేలా నూతన డిజైన్లతో రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేసి, అమ్మకానికి పెట్టింది. ఇందుకోసం పలువురు డిజైనర్లను సైతం ప్రభుత్వం నియమించింది. వధూ వరులకు అవసరమైన దోతీలు, మోడి జాకట్లు, చీరలు, షర్టులు, లెనిన్ షర్ట్ లతో పాటు నేటి యువతను ఆకట్టుకునేలా కుర్తాలు, షార్ట్ కుర్తాలను సైతం అమ్మకాలు చేస్తున్నారు. చిన్న పిల్లలకు కూడా సరిపడేలా గౌన్లు, ఇతర దుస్తులను కూడా కొత్త కొత్త డిజైన్లతో సిద్ధం చేసి విక్రయాలు చేస్తోంది.

కలంకారీ చీరలు, పెన్ కలంకారీ చీరలు, డిజిటల్ ప్రింటెడ్ చీరలు, ఎంబ్రాయిడింగ్ చీరలను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ విక్రయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభిస్తుండడంతో, విక్రయాలు ఘణనీయంగా పెరిగాయి. దీంతో చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి, నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తోంది.నేతన్నకు 365 రోజుల ఉపాధే లక్ష్యం నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే...మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనతో చేనేత రంగంలో ఉత్సాహం నెలకొంది. చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్ తో ఒప్పందాలు చేసుకున్నాం. ముఖ్యంగా ఈ కామర్స్ లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్ లైన్ లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించాం. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేయించి, ఆప్కో షో రూమ్ లతో పాటు ఆన్ లైన్ లోనూ అమ్మకాలు చేస్తున్నాం. నేతన్నలకు రెడీమేడ్ దుస్తుల కోసం అవసరమైన మెటీరియల్ తయారీపై శిక్షణ సైతం అందజేస్తోంది. దీంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా చేనేత అమ్మకాలు ఊపందుకున్నాయి.ఎస్.సవిత, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తెలిపారు

# సంపాదకీయం

## రష్యాతో భారత్ మరింత ముందుకు.. పాక్ లో ఆందోళన



దక్షిణాసియా భద్రతా సమీకరణంలో ప్రతిసారి కొత్త పుట రాసేది ఆయుధాల కొనుగోళ్లే. ఇటీవల "ఆపరేషన్ సిందూర్"లో భారత వాయుసేన వినియోగించిన ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్‌లో సృష్టించిన భయాం దోళన ఇప్పటికీ తగ్గలేదు. ఇప్పుడు అదే వ్యవస్థకు మరిన్ని యూనిట్ల కొనుగోళ్లు జరగవచ్చనే సమాచారం ఇస్లామాబాద్‌లో మరోసారి ఆందోళన రేకెత్తిస్తోంది. రష్యా రక్షణ రంగాధికారులు భారత్‌తో అదనపు డెలివరీలపై చర్చలు జరుగుతున్నది. ఈ సమాచారం బయటకు రావడం సర్వత్రా చర్చనీయాంశమైంది.ఈ పరిణామంలో ప్రధానంగా రెండు అంశాలు స్పష్టమవుతున్నాయి.

మొదటిది, భారత్ తన భద్రతా అవసరాల్లో ఎటువంటి రాజీ పడదని, అమెరికా వంటి పాశ్చాత్య ఒత్తిళ్లను పట్టించుకోదని. రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ కూడా ఈ విషయాన్ని బహిరంగంగానే అంగీకరించింది. రెండో విషయం, పాకిస్తాన్ వైమానిక శక్తి ఇప్పటికీ రక్షణాత్మక మోడ్‌లోనే ఉన్నదని. ఆపరేషన్ సిందూర్ సమయంలోనే ఎఫ్–16 జెట్లు సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ఇందుకు ఉదాహరణ.భారత్–రష్యా సంబంధాలు కేవలం కొనుగోళ్లకే పరిమితం కావడం లేదు. ట్యాంకులు, యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు, రైఫిల్స్ నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వరకు అనేక ఉత్పత్తులు భారత్‌లోనే తయారు అవుతున్నాయి. దీని వలన సాంకేతిక స్వావలంబన బలోపేతం అవుతూనే, అంతర్జాతీయ మార్కెట్లో భారత్ ప్రాధాన్యత పెరుగుతోంది. అరుదైన టెక్నాలజీ.. ఎస్–400 వ్యవస్థ ప్రత్యేకత దాని దూరప్రయోగ సామర్థ్యం. 400 కిలోమీటర్ల రేంజ్‌లో లక్ష్యాన్ని ఛేదించే ఈ టెక్నాలజీ ప్రపంచంలోనే చాలా అరుదైనది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ సామర్థ్యం ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. ఇక భారత్ మరిన్ని యూనిట్లు పొందితే, పాక్ వాయుసేనపై ఒత్తిడి మరింతగా పెరగడం ఖాయం. మొత్తం మీద, ఈ పరిణామం కేవలం ఆయుధాల లావాదేవీలే పరిమితం కావడం లేదు. ప్రాంతీయ శక్తి సమీకరణాలపై నేరుగా ప్రభావం చూపే అంశం. అందుకే పాక్ కనుకు తీయడం కూడా గగనమే.

మొదటిపేజీ తరువాయి

గెజిటెడ్ ఆఫీసర్స్ టైప్ -1 భవనాల్లో 4 టవర్లలో 384 ఫ్లాట్లు,ఒక్కొక్కటి 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో 9.62 లక్షల విస్తీర్ణంలో పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.ఇక టైప్ -2 భవనాల్లో మరో 4 టవర్లలో 336 ఫ్లాట్లు ఒక్కొక్కటి 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7.4 లక్షల విస్తీర్ణంలో జరుగుతుందన్నారు.మరోవైపు గ్రూప్ - డి ఉద్యోగుల కొరకు మొత్తం 6 టవర్లలో 720 ఫ్లాట్లు ఒక్కొక్కటి 900 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10.2 లక్షల విస్తీర్ణంలో వేగంగా నిర్మాణం జరుగుతున్నాయని మంత్రి తెలియజేశారు.మొత్తంగా 27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1440 ఇళ్ల నిర్మాణాలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని,శ్లాబ్ పనులు దాదాపు పూర్తికాగా,మిగిలిన వాటికి నవంబర్ నాటికి పూర్తవుతాయని, సీవరేజ్ ప్లాంట్ నిర్మాణం కూడా వేగంగా జరుగుతుందన్నారు. అన్ని భవనాలు మార్చి నెలాఖరులోగా పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వెళ్తున్నట్లు మంత్రి చెప్పారు.వీటిలో 50 శాతం ఇళ్లు అక్టోబర్ రెండు నాటికి పూర్తవుతాయని, అన్ని నిర్మాణాలు

## అమరావతిపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్న వారిని ప్రజలు క్షమించరు

పూర్తయిన తర్వాతే అధికారులకు అప్పగిస్తామన్నారు. అమరావతి చాలా సేఫ్ సిటీ అని,అమరావతిలో 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిమీ మేర లే అవుట్ రోడ్లు,4000 నివాస భవనాలు,ఐకానిక్ భవనాలు పనులు ఎంతో వేగంగా ముందుకు సాగుతుందని, అమరావతిలో పనులేమీ జరగడం లేదని పనిగట్టుకుని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. అసలు అమరావతిలో ఏం జరుగుతుందో ఇక్కడికి వచ్చి చూస్తే తెలుస్తుంది అని, అమరావతి అంతా గ్రాఫిక్స్ అంటున్న వారిని ప్రజలు క్షమించరని,అమరావతి చాలా సేఫ్ సిటీ అన్నారు. అమరావతిలో వరద నివారణ కొరకు నెదర్లాండ్స్ నిపుణులతో డిజైన్ వ్యవస్థను నిర్మిస్తున్నామని, అమరావతికి ఎలాంటి ముంపు లేకుండా కాలువలు,రిజర్వాయర్లు నిర్మాణం చేస్తున్నామని అన్నారు. చెప్పిన ప్రకారం మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తేల్చి చెప్పారు

## యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు

మొదటిపేజీ తరువాయి

కావాలనేది సమాచారం ఉన్నా సమస్య ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కిందిస్థాయిలో టిడిపి నాయకులు ఎరువులను దారి మళ్లించి అదనపు ధరకు అమ్ముకుంటున్నారని తెలిపారు. అక్రమ నిల్వలపైనా తనిఖీలు లేవని, పిఎసిఎస్, ఆర్‌బికెలకు కేటాయింపులూ లేవని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధరలేక లబోదిబోమంటున్నారని పేర్కొన్నారు. ధరలు పతనమైనప్పుడు వైసిపి హయాంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. ఐదేళ్లకాలంలో రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు 9,025 టన్నుల ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడిందని పేర్కొన్నారు. చినీ ధర టన్ను రూ.6 వేల నుంచి రూ.12 వేలకు పడిపోయిందన్నారు. ధరల స్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారని పేర్కొన్నారు. వైసిపి హయాంలో రూ.7,802 కోట్లు ఖర్చుచేసి రైతులకు తోడుగా నిలబడితే ఆ విధానానికి మంగళం పాడారన్నారు.

## టెంపుల్ టౌన్స్ లో పెద్దఎత్తున హోమ్ స్టేలు

మొదటిపేజీ తరువాయి

నిర్దేశించిన గడువులోగా వేర్వేరు పర్యాటక ప్రాంతాల్లో బస కోసం హోటల్ గదులను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 మార్చి నాటికి రాష్ట్రంలో 10 వేల గదులు అందుబాటులోకి రావాలని సీఎం సూచించారు. అలాగే 2029 నాటికి 50 వేల గదుల లక్ష్యాన్ని కూడా చేరుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు స్థలాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. పోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక ప్రాంతాలు, టౌన్ షిప్ లతో పాటు పర్యాటకంగానూ అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. అనంతపురంలో డిస్నీ వరల్డ్ సిటీ ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధుల్ని సంప్రదించాలని అధికారులకు సీఎం చెప్పారు. కొండపల్లి ఖిల్లా లాంటి ప్రాజెక్టులను దత్తత తీసుకునేలా ప్రైవేటు భాగస్వాములను గుర్తించాలన్నారు. ఉండవల్లి గుహల వద్ద లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటుతో పాటు, చింతపల్లిలో ఎకో టూరిజం, కుప్పంలో ఏనుగుల సఫారీ, విశాఖలో డాల్ఫిన్ షో వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఆకర్షణీయ బీచ్ ఫ్రంట్ లను అభివృద్ధి చేయండి**

వివిధ పథకాల కింద రాష్ట్రంలో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. స్వదేశ్ దర్శన్ పథకం కింద బొర్రా గుహలు, అరకు, లంబసింగిలో పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం చెప్పారు. సూర్య లంక బీచ్ ఎక్స్ పీరియన్స్ ప్రాజెక్టు పనులను రూ.97 కోట్లతో చేపట్టామని.. 2026 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రసాద్ పథకం కింద సింహాచలం, అన్నవరం దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులపైనా సీఎం ఆరా తీశారు. గండికోట టెంట్ సిటీని వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తైడ, అరకు, గండికోట, సూర్యలంక, బ్రిడ్జిలంక, లంబసింగి వంటి ప్రాంతాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద హేవ్ లాక్ బ్రిడ్జిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రాజెక్టును పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. రాజమండ్రిని స్పెషల్ టూరిజం హబ్ గా చేపట్టేలా ప్రాజెక్టులను తీసుకువచ్చే అంశం మీద దృష్టి సారించాలని సూచించారు. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఆకర్షణీయమైన బీచ్ ఫ్రంట్ లను గుర్తించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హెలీ, సీప్లేన్ టూరిజానికి సంబంధించి విజయవాడ-శ్రీశైలం, గండికోట-బెంగుళూరు, విశాఖ-అరకు లాంటి కొత్త మార్గాలను కూడా గుర్తించాలని స్పష్టం చేశారు. కోనసీమలో కాటేజ్ లైఫ్, విలేజ్ లైఫ్ వచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు.

సీ క్రూజ్ ప్రాజెక్టులతో పాటు రివర్ క్రూయిజ్ ను కూడా ప్రోత్సహించాలన్నారు. మరోవైపు విజయవాడలో దసరా ఉత్సవాలను మైసూరు ఉత్సవాల తరహాలోనే నిర్వహించేందుకు ప్రణాళిక చేసినట్టు అధికారులు తెలిపారు. సెప్టెంబరు 22 తేదీ నుంచి అక్టోబరు 2 తేదీ వరకూ విజయవాడలో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం సూచించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే వేర్వేరు ఈవెంట్ల సమయంలో ఆయా పట్టణాలు, నగరాల్లో పండుగ శోభ వచ్చేలా విద్యుత్ దీపాలంకరణతో పండుగ శోభ వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు. అలాగే సంప్రదాయ వంటకాలను కూడా ప్రోత్సహించేలా చూడాలని పేర్కొన్నారు. ఈవెంట్ల సమయంలో నగరాలు, పట్టణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి విశాఖ, విజయవాడ, అమరావతి, తిరుపతి లాంటి నగరాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

**పర్యాటకంలో అరకు కాఫీ, కూచిపూడి, ఎర్రచందనం ఉత్పత్తుల బ్రాండింగ్**

పర్యాట రంగానికి మరింత శోభ తెచ్చేలా అదనపు ఆకర్షణలు జోడించటంతో పాటు, స్థానికంగా ఉన్న ఉత్పత్తులను కూడా బ్రాండింగ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అన్ని పర్యాటక ప్రాంతాలు, ప్రత్యేకంగా నిర్వహించే ఈవెంట్లలోనూ అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేయటంతో పాటు అరుదైన ఎర్రచందనం బొమ్మలు, ఫర్నిచర్ లాంటి ఉత్పత్తులను కూడా ప్రదర్శించాలన్నారు.

అలాగే మన సంప్రదాయ నృత్య కళ కూచిపూడి, మంగళగిరి, ధర్మవరం, వెంకటగిరి లాంటి చేనేత క్లస్టర్లలో ఉత్పత్తయ్యే వస్త్రాలు, సేంద్రీయ ఉత్పత్తులకు కూడా బ్రాండింగ్ వచ్చేలా చేయాలని అన్నారు. గోదావరి పుష్కరాలకు సంబంధించి ముందస్తుగా కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహిద్దామని మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

దీనికి సీఎం అంగీకరించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సూర్యలంకలో ఫెస్టివల్ నిర్వహించవచ్చని సీఎం సూచించారు. పర్యాటకుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక చిన్న సంఘటన జరిగినా మొత్తం పర్యాటక రంగం దెబ్బతింటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

శాంతిభద్రతలు, భద్రతతో పాటు పర్యాటకుల పట్ల మర్యాదగా ప్రవర్తించడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. రాష్ట్రపతి భవన్ లో ప్రదర్శించేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరు పురాతన తెలుగు తాళ పత్ర గ్రంథాలను సీఎం పరిశీలించారు. ఈ సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్ వర్చువల్ గా, ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన పొట్టి సుబ్బారావు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పొట్టి శ్రీరాములు వంశస్థుడు పొట్టి సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడ మద్రాసు నుంచితెలు గువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగువారి కోసం రాష్ట్ర ఏర్పడడానికి అసువులు.బాపిన శ్రీ పొట్టి శ్రీరాములు .కి నూతన ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర రాజధాని అయినటువంటి అమరావతి లో కూటమి ప్రభుత్వం 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయుటకు ఆరు పాయింట్ ఐదు ఎకరాల విస్తీర్ణంలో హాస్యవిగ్రహం ఏర్పాటుచేసి పార్కులు నందనవనం చేయటానికి ప్రభుత్వ అంగీకరించి నందుకు వారు చేసిన త్యాగ ఫలానికి ఇప్పటికి ప్రభుత్వం గుర్తించినందుకు మా పొట్టి వారి అందరి తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు .తెలియపరుస్తున్నాను అలాగే పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వారి ఇంటిలో ఎక్కడైతే ఆమరణ నిరాహార దీక్ష చేశారు అప్పటి వాడినవస్తువులతో మ్యూజియం గా ఏర్పాటు చేయాలని మేము కోరుకుంటున్నాం కూటమి ప్రభుత్వానికి మరొకసారి ఆంధ్రప్రదేశ్లో ఉన్న మా పొట్టి వారి వంశస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు.తెలియపరుస్తున్నామని పొట్టి వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు

## సేవారత్న అవార్డు కు ఎంపికైన షేక్ మహబూబ్ వలి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి కి రాష్ట్ర స్థాయిలో సేవా రత్న అవార్డు కు ఎన్నికైనట్లు ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ ఆహ్వాన పత్రిక పంపించారని షేక్ మహబూబ్ వలి తెలిపారు సెప్టెంబర్ 7 వ తేదీన కడపలో జరగనున్న కార్యక్రమం లో అవార్డు ప్రధానం అందజేయడం జరుగుతుందని.తెలిపారు .సందర్భంగా మహబూబ్ హెూలీ మాట్లాడుతూ ఆపదలు ఉన్నవారికి ఎంతోమందికి తన వంతు సాయం సహకారాలు అందిస్తున్నానని నాకు ఇవే కాక ఇంకా మరెన్నో అవార్డు లు వచ్చాయని నాకు మా తల్లిదండ్రుల నుంచి మాకు వారసత్వంగా సేవ చేసే భాగ్యం.వచ్చిందని ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలు చెప్పారు

## చంద్రశేఖర్ గుప్తా జయంతి సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కవలకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి వారోత్సవములలో భాగముగా వాసవి విజన్ క్లబ్, మార్కాపురం వారు 3వ రోజు వాసవి అమ్మవారి శాలకు వాటర్ డబ్బును అందజేశారు అనంతరం రాయవరం గ్రామము.నందు వృద్ధురాలు, పేదరాలు ఒంటరి జీవితం అనుభవించుచున్న అచ్యుత అనసూయమ్మ కు మన విజన్ క్లబ్ తరపున సెక్రటరి మోటపోతుల కిషోర్ కుమార్ నిత్యావసర సరుకులు అందజేయటం జరిగినది,ఈ కార్యక్రమములో సెక్రటరి మోట పోతుల కిషోర్ కుమార్, గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ క్లబ్బు వ్యవస్థాపకులు ఏలూరు వెంకటేశ్వర్లు, రాయవరం గ్రామ ప్రముఖులు పాల్గొనడం జరిగినది.

## ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో మహిళల భారీ ర్యాలీ



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం లో భాగంగా ఉచిత బస్సు సర్వీస్ ప్రారంభించిన నేపథ్యంలో పట్టణంలోని పురవీధులలో మహిళలలతో కలిసి నృత్యం చేస్తూ కార్యకర్తలను ఉత్సాహ పరచిన ఎమ్మెల్యే కందులముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు సౌకర్యం కల్పించడంతో ఆనందం వ్యక్తం చేసిన పెద్ద సంఖ్యలో మహిళలు.

## మాదిరెడ్డి గురువారెడ్డి ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం టౌన్ 10వ బ్లాక్ నందు మాదిరెడ్డి గురువారెడ్డి ఇటీవల కాలంలో కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుం టుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గురువారెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించి బాగోగులు తెలుసుకోవడం జరిగింది.

## దృష్టి లోపం ఉన్న విధ్యార్ధులకు పరిక్షలు



ప్రజాభూమి, వేంపల్లె

దృష్టి లోపం ఉన్న విధ్యార్థులను గుర్తించి వీరికి కంటి అద్దాలు పంపిణీ చేసేందుకు పరిక్షలు నిర్వహించారు. బుధవారం స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాల, మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను కంటి వైద్య అధికారి డా.రెడ్డెన్న పరిక్షలు చేశారు. దాదాపు 420 మంది విద్యార్థులకు కంటి పరిక్షలు నిర్వహించగా 31 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. వీరికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుభాషిణి, శాంతి, నిహారిక, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, ప్రిన్సిపాల్ సుగుణ, స్టాఫ్ నర్సు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు గాజువాక కేబుల్ ఆపరేటర్స్ వినతిపత్రం



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన ఎ.పి. ఫైబర్ నెట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఇంటర్నెట్, కేబుల్ చానల్స్ అందుబాటులో ఉండే విధంగా కేవలం రూ.90/- లకే ప్రతీ ఇంటికి ఇంటర్నెట్ వచ్చే విధంగా ఎ.పి. ఫైబర్ నెట్ ను అందించారు. కానీ గత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసి ఆపరేటర్లకు, ప్రజలకు భారంగా తయారు చేసి సామాన్యుడు ఇంటర్నెట్ చూడలేని విధంగా రేట్లు పెంచి మెయింటెనెన్స్ చేయకపోవడం వలన దీనినే నమ్ముకుని బ్రతుకుతున్న ఆపరేటర్లు రోడ్డున పడియున్నారు. అంతేకాకుండా సెటాప్ బాక్సులు తీసుకున్న వినియోగదారులు కొంతమంది వినియోగించకపోవడం, మరికొంత మంది వేరే ఊరికి ట్రాన్స్ఫర్ అయిపోయి బాక్సులు తీసుకుపోవడంతో ఆ బాక్సులు మాకు తిరిగి ఇవ్వకపోవడం వలన ఆ బాక్సులకు ఆపరేటర్లకు రుణ భారంగా ఒక్కో బాక్సుకి రూ. 59/-లు ప్రభుత్వానికి కట్టవలసివస్తుంది. అలాగే కరెంటు పోల్స్కి పోల్ టాక్స్ కట్టవలసినదిగా ఆపరేటర్లకు ఫోన్ చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించగలరు.మా కేబుల్ ఆపరేటర్లు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా దీని ద్వారా స్వయం ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి కల్పిస్తూ జీవనం సాగిస్తున్నారు.కనుక శ్రీవారు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తగు న్యాయం చేయాలని కోరారు.

## గంకల కవిత అప్పారావు యాదవ్ ఫిర్యాదు పై స్పందించిన అధికారులు త్వరలో 48 వ వార్డులో రింగ్ పోల్స్ వెలుగులు



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

జీవీఎంసీ 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమీషనర్,జీవీఎంసీ మేయర్,ఏపీఈపీడీసీఎల్ సీఎండి లకు పలుమార్లు వినతులు చేశారు.గంకల కవిత అప్పారావు యాదవ్ పిర్యాదుపై అధికారులు స్పందించి మంగళవారం వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా 48వ వార్డునకు ఆరు నూతన రింగ్ పోల్స్ కేటాయించినట్లు గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా వార్డులో ఏ ప్రాంతంలో రింగ్ పోల్స్ అవసరం ఉన్నది అనేది మంగళవారం రాత్రి అధికారులతో కలిసి గంకల కవిత అప్పారావు యాదవ్ పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48 వ వార్డు అంతా కొండ ప్రాంతం కావడంతో చీకటి ప్రదేశం నెలకొంటుందని,నిత్యం దొంగతనాలు జరుగుతున్నాయని పలుమార్లు కలెక్టర్, జీవీఎంసీ కమీషనర్,జీవీఎంసీ మేయర్,ఏపీఈపీడీసీఎల్ సీఎండి లకు వార్డులో నూతన రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని వినతి అందజేయడం జరిగిందని, ఇదే విషయంపై జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించడం జరిగిందన్నారు. జీవీఎంసీ కమిషనర్,మేయర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి వార్డులో ఆరు పోల్స్ కేటాయించడం జరిగిందని గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. అతి త్వరలో వార్డులో మరిన్ని వీధి దీపాలు,సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామని గంకల హామీ ఇచ్చారు.48వ వార్డులో రింగ్ పోల్స్ ఏర్పాటు పట్ల గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి ఫలించిందని, వార్డులో గంకల కవిత అప్పారావు యాదవ్ కృషితో నూతన వెలుగులు వెలగడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల కవిత అప్పారావు యాదవ్ సూచించారు.

## ఎన్ ఎచ్ ఆర్సీ దక్షిణాది రాష్ట్రాల మీడియా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కేశానపల్లి.కిరణ్ కుమార్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్,( ఎన్ ఎచ్ ఆర్సీ) దక్షిణాది రాష్ట్రాల మీడియా కార్యదర్శిగా 99 టీవీ ఉత్తరాంధ్ర, రీజినల్ కోఆర్డినేటర్, కేసానపల్లి కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు ఎన్. హెచ్. ఆర్. సి చైర్మన్ సంపత్ కుమార్,రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కుమార్,జిల్లా అధ్యక్షుడు శంకర్రావు ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందుకున్నారు కేసానపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో సామాన్యులకు ఏ కష్టం వచ్చినా కౌన్సిల్ మీడియా కార్యదర్శిగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని,మానవ హక్కుల ఉల్లంఘనల ఫిర్యాదులపై బాధితులకు న్యాయం జరిగేందుకు ఎన్ ఎచ్ ఆర్సీ వొ చక్కని వేదిక అన్నారు మానవ హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలను సూచిస్తూ ప్రభుత్వానికి కౌన్సిల్ ఛైర్మన్, రాష్ట్ర అధ్యక్షుల ఆమోదంతో సిఫార్సులు చేయడం కర్తవ్యంగా భావిస్తున్నట్టు తెలిపారు దక్షిణాది రాష్ట్రా లకు మీడియా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంపత్ కుమార్ తనపట్ల నమ్మకంతో అత్యున్నత బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్టీల్ ప్లాంట్లో కాపర్ ప్లేట్ల చోరీలో పురోగతి



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

స్టీల్ ప్లాంట్లోని కాపర్ ప్లేట్లు చోరీ కేసులో క్రైమ్ పోలీసులు పురోగతి సాధించారు. గత నెల 28న కాపర్ ప్లేట్లు చోరీ అయినట్లు క్రైమ్ పోలీసులకు అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన గాజువాక క్రైమ్ సీఐ శ్రీనివాసరావు రెండు కాపర్ ప్లేట్లు స్వాధీనం చేసుకొని అనుమానితులను విచారణ చేస్తున్నారు. విచారణ జరుగుతుందని చోరి అయిన ప్లేట్ల విలువ రూ.25 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం

### పంచాయితీ సీనియర్ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు ( చిన్నా.



భీమవరం ప్రజాభూమి ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలంలోని మొగల్తూరు గ్రామాన్ని పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని మొగల్తూరు గ్రామపంచాయతీ సీనియర్ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్న) తెలియజేశారు. ప్రత్యేకమైన సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్నా ) ప్రజా భూమి విలేకరితో మాట్లాడుతూ పలు విషయాలను తెలియజేశారు. వాటిలో భాగంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలు ప్రకారం చెత్త నుండి సంపద సృష్టించడానికి తగిన ప్రణాళికను రూపొందించి ముందుకు వెళుతున్నామని, అలాగే తడి చెత్త పొడి చెత్త పంచాయతీ నుండి ఇంటి వద్దకు వచ్చే గ్రీన్ వెహికిల్స్ లలో వేరువేరుగా వేయాలని గ్రామ ప్రజలకు ఇప్పటికే అవగాహన కల్పించామని పేర్కొన్నారు.సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ,డిప్యూటీ ఎంపీడీవో నవీన్ సహకారంతో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి కిరాణా షాపులు యజమానులకు, పచ్చి మాంసాలు విక్రయించే దుకాణం దారులకు, కూరగాయల వ్యాపారస్తులకు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించవలసినదిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు పంచాయతీ వారికి సహకరించి ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి కుంటలు నిలవ లేకుండా చూసుకొని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలియజేసామని అన్నారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఉదయం 6 గంటల నుంచి ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చే రోడ్లు, కచ్చ డ్రైన్లు, క్లీనింగ్ తో పాటు దోమలు పెరగకుండా దోమల నివారణ మందులు కూడా పిచికారి చేస్తున్నామని తెలిపారు. దీనికి పంచాయతీ కార్మికుల పూర్తి సహకారం కూడా ఉండటం ఎంతో ఆనందకరమని మరి ముఖ్యంగా పేరుపాలెం శ్రీనివాసు పంచాయతీ వ్యవహారాలను చూసి తనకు సహకరిస్తుండడం సంతోషించదగ్గ విషయమని తెలియజేశారు.అలాగే గ్రామ ప్రజలు పలువురు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి గా ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్న) మళ్లీ ఈ గ్రామానికి రావడంతో గ్రామ పరిశుభ్రత తో పాటు మౌలిక సదుపాయాలను ఎటువంటి ఇబ్బందులు లేవని మరీ ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శి అనుక్షణం పంచాయతీ కార్యాలయంలోనే అందుబాటులో ఉంటూ తమకు అన్ని విధాల సహకరించటం స్వతహాగా సౌమ్యుడు మంచి వ్యక్తి, వివాద రహితుడు కావడంతో తమకు ఎటువంటి ఇబ్బందులు లేవని తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం.

## అన్యమత ఆలయం మా గ్రామంలో వద్దు

### చెంచులక్ష్మి ఎస్టికాలనీ వాసులు



ప్రజా భూమి, రామచంద్రపురం

మా గ్రామం మొత్తం హిందువులే ఉన్నాము. హిందువుల మధ్యలో అన్యమత ఆలయం వద్దంటూ రామ చంద్రపురం మండలంలోనీ చెంచులక్ష్మి ఎస్టీ కాలనీవాసులు తాహసిల్దార్ మధుసూదన్ రావుకు వినతిపత్రం అందించారు.తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం నెన్నూరు పంచాయతీ పరిధిలోని చెంచులక్ష్మి ఎస్టీ కాలనీలో తిరుపతికి చెందిన పలువురు అన్యమత ఆలయానికి పనులు ప్రారంభించారు. అయితే ఎస్టీ కాలనీవాసులు వద్దన్నా వారు వినకపోవడంతో కాలనీవాసులు బుధవారం రామచంద్రపురం మండల తహశీల్దార్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా యొక్క ఎస్టీ కాలనీలో మొత్తం హిందువులే అన్ని, అటువంటి వారి మధ్యలో అన్యమత ఆలయం కట్టడం మేము ఒప్పుకునేది లేదన్నారు. ఇప్పటికే దీనిపై పోలీసులకు కూడా సమాచారం అందించామన్నారు. అధికారులు స్పందించి ఆ యొక్క ప్రదేశంలో అన్యమత ఆలయం కట్టించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు జనార్దన్ చౌదరి మాట్లాడుతూ రామచంద్రపురం మండలంలో ప్రశాంతమైన వాతావరణం, పవిత్రమైన పుణ్యక్షేత్రాలు ఆశ్రమాలు, మహిమాన్విత పర్వతాలు వెలిసి ఉన్న ప్రదేశాలలో అన్యమత ఆలయాలు నిర్మించడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారని వారిని ఎట్టి పరిస్థితుల్లో మేము ఎదుర్కొంటామని ఈ విషయాలపై ఎమ్మార్వోకి , మండల ఎస్సైకి తెలియపరిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్న రాగిపాలెం విహాస్..

ప్రజాభూమి, చంద్రగిరి:



ఒడిస్సా రాష్ట్రం కటక్ జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ రెండో తేదీ జరిగిన టైక్వాండో కైరోగి పుంసే నాలుగవ సబ్ జూనియర్, సీనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో తిరుపతికి చెందిన రాగి పాలెం విహాస్ బ్రాంజ్ మెడల్ ను కైవసం చేసుకున్నారు. విహాస్ టైక్వాండో కైరోగి పుంసే సబ్ జూనియర్ అండర్- 38 కిలోల బాలుర విభాగంలో ప్రత్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించి విహాస్ అత్యధిక పాయింట్లతో బ్రాంజ్ మెడల్ గెలుపొందారు. రాయలసీమ ఉమ్మడి జిల్లాల నుంచి మొట్టమొదటిసారిగా జాతీయస్థాయి టైక్వాండో పుంసే సబ్ జూనియర్ పోటీలకు విహాస్ హాజరై తొలి కాంస్య పతకాన్ని సాధించారు. ఆ విద్యార్థి కాంస్య పతకం సాధించడం పట్ల రాయలసీమ జిల్లాలలోని , టైక్వాండో క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారు. ఈ విజయానికి తోడ్పడిన కోచ్ లు, మేనేజర్లు, గోవర్ధన్ ,పవన్ కుమార్ , సాయిరాం , రోహిత్ కు రుణపడి ఉంటానని విహాస్ తెలిపారు. బ్రాంజ్ మెడల్ సాధించిన విహాస్ ను ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.

## పనపాకం-డోర్నకంబాల లోపాలంబడి కార్యక్రమం..!

### "భూసార ఆధారిత ఎరువులు వాడండి:డా" రామకృష్ణారావు..

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలోని "పన పాకం మరియు డోర్నకంబాల గ్రామాలలో పొలం పిలుస్తుంది మరియు గ్యాప్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం ,( డాట్ సెంటర్), చిత్తూరు కోఆర్డినేటర్ %డ% ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. రామకృష్ణారావు, మండల వ్యవసాయ అధికారి, సి. విజయ్ భాస్కర్, రైతు సేవా కేంద్రం, డోర్న కంబాల వి. ఎస్.ఎ., షారోన్ మరియు రైతులు పాల్గొన్నారు.ప్రిన్సిపల్ సైంటిస్ట్ %డ% కో ఆర్డినేటర్ డా. ఎ రామకృష్ణారావు మాట్లాడుతూ: రైతులు భూసార పరీక్షలు చేయించుకుని భూసార ఆధారిత ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు.వరిలో ఆశించే కాండం తొలిచే పురుగు మరియు ఆకుముడత, అగ్గి తెగులు బ్యాక్టీరియా ఎండు తెగుళ్ళ నివారణ గురించి రైతులకు వివరంగా తెలియజేశారు.గ్యాప్ పొలంబడి లో భాగంగా వేరుశనగ లో ఆశించే పురుగులు తెగుళ్ల నివారణ కోసం సమగ్ర ససరసర పద్ధతుల గురించి రైతులకు వివరంగా తెలియజేశారు.రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు, పచ్చి రొట్టె పంటలు, పురుగుమందులకు ప్రత్యామ్నాయంగా జీవ సంబంధమైన మందులు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.వ్యవసాయ అధికారి సి. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ: అన్నదాత సుఖీభవ, పీ.ఎం. కిసాన్, ఈ పంట నమోదు బుకింగు మరియు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించడం జరిగినది.పొలం పిలుస్తోంది కార్యక్రమం తర్వాత వరి పంటను సందర్శన చేసి వరి పంటలో ఆశించే పురుగులు మరియు తెగుళ్లు నివారణ గురించి డా. ఏ రామకృష్ణారావు రైతులకు తెలియజేశారు.

## అనాధాశ్రమంలో అల్పాహారం పంపిణీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు అనాధాశ్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి పుట్టినరోజు సందర్భంగా కూటమి బృందము, అభిమానులు తదితరులు కలిసి ఉదయం అల్పాహారాన్ని అక్కడ అనాధలకు పంపిణీ చేశారు. తొలుత బర్డే కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, పార్థసారథి పేద ప్రజలకు ఎన్నో సేవలు చేస్తున్నారని, జిల్లాలోనే వారికి మంచి గుర్తింపు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివయ్య,అనిల్ కుమార్,వెంకటేష్, నారాయణస్వామి, డాబా రామాంజనేయులు, మల్కాపురం రవి, అంజి,మంత్రి సత్యన్నా టీం రామకృష్ణ,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం, 4 సెప్టెంబర్, 2025


## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి కొయ్యలగూడెం:



మండలంలోని రాజవరం గ్రామం నందు మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన భార్య భర్తలు తోటసాని సత్యనారాయణ భవానిలు గ్యాస్ పొయ్యి మీద టీ పెట్టుకునే క్రమంలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో గ్రామస్తులు,చుట్టుపక్కల వారు ఊపిరిపించుకున్నారు.ఈ అగ్ని ప్రమాదంలో పెంకుటిల్లు మొత్తం పూర్తిగా దగ్ధమైంది.ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు,బట్టలు, విలువైన వస్తువులు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి.రోజువారి కూలీ చేసుకుని జీవనం సాగించే కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పాలయ్యారు.

**పూర్తిగా నిరాశ్రయులయి:**అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి గంగవరం గ్రామానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు 11వ వార్డు మెంబర్ వాడపల్లి రమేష్ అండగా నిలిచారు.విషయం తెలుసుకున్న ఆయన బుధవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని తన వంతు ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగటం చాలా బాధాకరమని విషయం తెలుసుకున్న ప్రతి ఒక్కరూ ఆ కుటుంబానికి అండగా నిలబడటం చాలా మంచి ఆలోచనని అదేవిధంగా జనసేన పార్టీ తరఫున ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజవరం సర్పంచ్ ఏలేటి చిన తుక్కుయ్య,బల్లే కేసు బాబు,చిన్నంశెట్టి కిరణ్,చిన్నంశెట్టి మురళి,దుగ్గిరాల సత్తిపండు అనంతల సత్తిబాబు,జాలాది చంద్రరావు,కండిల్లి అనిల్ పాల్గొన్నారు

## ఆ ఫ్యాక్టరీ వల్ల మొత్తం పొల్యూషన్

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం




పట్టణంలో నవభారత్ ఇండస్ట్రీ పామాయిల్ ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యపు నీరు తాగి 3 సంవత్సరాల క్రితం కొండపల్లి భాస్కరరావు కి చెందిన సుమారు మూడు పాడే గేదెలు సంవత్సరం క్రితం ఒక పాడె గేద అకాల మరణించడం జరిగిందని అప్పటి అధికారులు నవభారత్ యాజమాన్యం తో మాట్లాడి న్యాయం చేస్తామని నమ్మించి మోసం చేశారని గత వై.సీ.పి పాలకులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ని కలిసి తమ కుటుంబం మొత్తం ఆ పాడే గేదెల మీద ఆధార పడి బ్రతుకుతున్నామని తన గోడుని చెప్పుకుంటూ అప్పటి న్యూస్ పేపర్ క్లిప్పింగ్ లు హాస్పటల్ రిపోర్ట్స్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన కంప్లెయింట్ లెటర్ చనిపోయినప్పటి పశువుల ఫోటోస్ శాసనసభ్యులకు అందించడం జరిగింది శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ పొల్యూషన్ బోర్డుతో మాట్లాడి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందరికీ అందజేస్తుంది

### టిడిపి గ్రామ ప్రెసిడెంట్ నారాయణరావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



స్మార్ట్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని స్వర్ణ వారి గూడెం పార్టీ అధ్యక్షులు ఎంద్రప్రగడ నారాయణరావు అన్నారు. స్వర్ణ వారిగూడెం గ్రామంలో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నూపా వెంకటేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంద్రప్రగడ నారాయణరావు, గ్రామ సెక్రెటరీ కోణాల శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు పిన్నామని శ్రీనివాసరావు, జనసేన నాయకులు తొమ్మిదేళ్ల వెంకటరత్నం, మొడియం నాగు, సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ కుదేలైంది : ఆచంట నియోజకవర్గం వైసీపీ నాయకులు.

### వైసీపీ గ్రామ అధ్యక్షులు గా ముత్యాల అమ్మన్న నాయుడు ఎన్నిక.

ఆచంట, ప్రజాభూమి ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి పార్టీ అధినాయకత్వం గ్రామ కమిటీల కార్యచరణ చేపట్టారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వైసిపి నాయకులు కార్యకర్తల సమన్వయంతో కమిటీలను నియమించాలంటూ మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాల మేరకు బుధవారం గ్రామ కమిటీలు వేసి అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది ఆచంట మండలం కరుగోరిమిల్లి గ్రామంలో ముత్యాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్ష పదవిని ముత్యాల అమ్మన్న నాయుడుకు కేటాయించారు. ఈ సందర్భంగా ముత్యాల అమ్మన్ననాయుడు మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ పదవిని సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ పట్ల విధేయతతో పనిచేస్తానని పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు.ఆచంట మండలంలో ఉన్న 12 గ్రామాల వైసిపి ముఖ్య నాయకులు జక్కంశెట్టి చంటి,ముత్యాల నాగేశ్వరరావు,కోట వెంకటేశ్వరావు,మహిళా నాయకురాలు ఎనుములంక మాధవి, కర్రీ వేణారెడ్డి,పిప్పరపల్లి బుజ్జి, తదితరులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ పథకాలు అమలు చెయ్యకపోవడం విఫలం చెందడంతో రాష్ట్రంలో ప్రజలు అసంతృప్తో ఉన్నారని రానున్న రోజుల్లో మళ్లీ వైసీపీ విజయకేతనం ఎగరవేయడం జగన్మోహన్రెడ్డి సీఎం కావడం ఖాయం అని, ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని యదేచుగా ఇసుక దోపిడీ విచ్చలవిడిగా మద్యం ప్రభుత్వ పథకాలు అమలు కాక సూపర్ సిక్స్ కుదేలయిందని వైసీపీ కార్యకర్తలు ఎవరు దేనికి భయపడకుండా ప్రలోభాలకు లొంగకుండా అందరూ కూడా కలిసి కట్టుగా ఎదుర్కొనడానికి సంసిద్ధం కావాలంటూ గ్రామ కమిటీలో నాయకుల బానినీ వినిపించారు గ్రామ కమిటీ సభకు భారీ ఎత్తున వైసిపి నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొని జై జగనన్న అంటూ నినాదాలతో సభని విజయవంతం చేశారు.



## 6వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయండి - ఎస్ఎఫ్ఐ

ప్రజాభూమి, బుట్టాయగూడెం




విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆద్వర్యంలో సెప్టెంబర్ 6వ తేదీన జరిగే ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కె. లెనిన్ పిలుపునిచ్చారు. బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో బుధవారం చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం ముగుస్తుందని విద్యార్థుల సమస్యలను, ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. విద్యార్థుల ఫీజులు యాజమాన్యాల ఖాతాల్లోకి జమ చేస్తామని హామిఇచ్చి గత రెండు సంవత్సరాలుగా ఫీజురీయింబర్స్మెంట్ ఒక్క దఫా కూడా పూర్తిస్థాయిలో విడుదలచేయలేదని అన్నారు. దీనితో ఫీజులు కడితేనే పరీక్షలు అనుమతి ఇస్తామని యాజమాన్యాలు తేల్చిచెప్పడంతో ఫీజులు చెల్లించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులపాలౌతున్నారని అవేదన వ్యక్తంచేసారు. యువగళం పాదయాత్రలో విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ77 ను రద్దు చేసి పీజి ఎక్కడ చదువుకున్నా ఫీజులు చెల్లిస్తామని దీనిని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు నోరు మెదపడంలేదని తెలిపారు. వేలాది మంది విద్యార్థులకు పిజి చదువును కలగానే కూటమి ప్రభుత్వం మిగిల్చిందన్నారు. పాఠశాల, జూనియర్ కళాశాలల్లో విద్యార్థి సంఘాలకు ప్రవేశాన్ని నిషేదిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ డిమాండ్స్ పలుమార్లు ఎంఆర్ఓల వద్ద నుండి కలెక్టర్లు, ఆయా శాఖల ఉన్నత అధికారుల వరకూ పదేపదే విన్నవిస్తున్నా, ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అందుచేతనే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చెపట్టామని తెలిపారు. చలో విజయవాడ ను రాష్ట్రంలో ఉన్న విద్యార్థి లోకం పాల్గొని జయపద్రం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, షణ్ముఖ్ జశ్వంత్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్, జల జీవన్ మిషన్ అమలు, నిర్వహణపై సమీక్ష

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



స్వచ్ఛ భారత్ మిషన్, జల జీవన్ మిషన్ అమలు, నిర్వహణపై బుధవారం ఢిల్లీ నుంచి డిపార్ట్మెంటు ఆఫ్ డ్రింకింగు వాటరు అండ్ శానిటేషన్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 16 జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జల జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో జరుగుతున్న పనులకు సంబందించి సెక్రటరీ కి వివరించారు.జిల్లాలో 4,79,752 ఇళ్ళకు గాను ఆగస్టు 2019 నాటికి 2,56,892 ఇళ్ళకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వగా, జలజీవన్ మిషన్ నందు 1,60,006 ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.మరో 62,854 ఇళ్ళకు మంచినీటి కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో 603 గ్రామములకు గాను 306 గ్రామములు హర్ ఘర్ జల్ గా గ్రామములుగా ధ్రువీకరిచబడ మైనదన్నారు.జిల్లాలో 4 ల్యాబ్ లకు గాను 3 ల్యాబ్లు గా అక్రిడిటేషన్ అయివున్నాయి. జిల్లాలో 45 ప్రత్యేక గిరిజన గ్రామములో 2848 ఇళ్ళకు గాను 2396 ఇళ్ళకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. మరో 452 కనెక్షన్లు డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.అన్ని నీటి వనరులను ఫీల్డ్ యూసర్ యాప్ ద్వారా జియోటాగ్ చేయించి, ఫిజికల్ పురోగతిని ఎప్పటికప్పుడు లో పొందుపరచాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ఈ జి.త్రినాథ బాబు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది సంజీవని లాంటిది: ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




అనారోగ్యంతో బాధపడేవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనివంటిదని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ఫండ్తో ఎంతోమంది బాధితుల జీవితాల్లో ఆర్థిక భరోసా నింపుతున్నామన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోంది. తమ అనారోగ్య పరిస్థితులను వివరిస్తూ ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతులందించిన వారికి త్వరితగతిన సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి చూపుతోన్న చొరవ ప్రశంసనీయంగా నిలుస్తోంది. ఇదేక్రమంలో బుధవారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 22 మంది లబ్దిదారులకు 8లక్షల 58వేల 189రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, వారికి భరోసా కల్పించారు. అలాగే 10లక్షల 50వేల రూపాయల విలువైన రెండు ఎల్వోసిలను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి,,, పేదవారికి ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే ఇప్పటివరకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 3కోట్ల 20 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భాజపా "సారథ్యం" సభకు తరలిన బిజెపి శ్రేణులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి





మండలంలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులు బుధవారం ఏలూరులో రాష్ట్ర బిజెపిఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) ఆధ్వర్యంలో జరిగిన సారథ్యం సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విచ్చేసిన సందర్భంగా మండలం నుండి పెద్ద ఎత్తున భాజపా శ్రేణులను తరలించినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు చాత్రాతి ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా చాత్రాతి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ఈ సారథ్యం సభలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఏలూరు జిల్లాలో అనేక పరిశ్రమలు స్థాపించి జిల్లాను ప్రగతి పథంలో జిల్లాలో ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని మాధవ్ భరోసా ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో త్వరలో పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి తరలి వెళ్ళిన వారిలో మండల బిజెపి అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి ప్రసాద్, జీలుగుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి బిజెపి పులగం సుబ్బారెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మణ్ ,భీమిరెడ్డి సత్య వరప్రసాద్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, పైడిమర్ల కోటిరెడ్డి, వీరంకి బాలు, ఊడ శ్రీనివాస్, కేతిరెడ్డి రాజకుమారి, తదితరులు ఉన్నారు.

## ఫ్రెండ్లీ డాక్టర్స్ గా ఉండాలన్న ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

ప్రజా భూమి జంగారెడ్డిగూడెం



ఏరియా హాస్పిటల్ లో జరిగిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో లో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసన సభ్యులు ఈ సమావేశంలో శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ హాస్పిటల్ సూపరింటెండెంట్ వద్ద నుంచి ఇన్ పేషెంట్స్ వివరాలు డాగ్ మరియు స్నేక్ బైట్స్ కు సంబందించి వారికీ ఏవిధమైన చికిత్స అందుతుంది డాక్టర్స్ పనితీరు మొదలగు వాటిపై సమీక్ష జరిపారు హాస్పిటల్ కి వచ్చే పేషెంట్స్ విషయం లో వారికీ అందించే వైద్యం మాత్రం త్వరతగతిన అందించాలని ఫ్రెండ్లీ డాక్టర్స్ గా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మా బాధలు వినండి మహా ప్రభు రైతులు



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

తహసిల్దార్ తో మాట్లాడుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు ఇచ్చిన రైతులుకనీసం రైతులు త్యాగం చేసిన భూములకు సర్వీస్ రోడ్లు కూడా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చెయ్యొద్దు అంటూ తహసీల్దార్ ముందు ఆవేదన వ్యక్తం చేసిన రైతులకు ఫీల్డ్ హైవేకు భూములు ఇచ్చేముందు తమకు సర్వీస్ రోడ్ ఇస్తామని తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఇప్పుడు కనీసం సర్వీస్ రోడ్డు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం న్యాయమా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించే విధంగా జిల్లా అధికారులతో మాట్లాడతానన్న జంగారెడ్డిగూడెం తహసిల్దార్ స్లీవ జోజి

## స్పోర్ట్స్ బ్యాంక్ క్రికెట్ కోర్టు ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ , కొండ్రెడ్డి కిషోర



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

సాయిబాబా స్తూపం వద్ద నూతనంగా చీమకుర్తి గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ బ్యాంక్ క్రికెట్ కోర్టు ను ప్రారంభించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆయన తో పాటు మండల పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ కూటమి నాయకులు పాల్గొన్నారు ఇందులో భాగంగా కాసేపు బ్యాటింగ్ చేసి యువత ను అలరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్పోర్ట్స్ లో పాల్గొని తమకున్న క్రీడా స్ఫూర్తిని పెంచుకోవాలని ఇలా స్పోర్ట్స్ ఆడటం వల్ల శరీరం కూడా హెల్దీగా ఉంటుందని అన్నారు

## నిరాశ్రయ కుటుంబానికి 20 వేలు ఆర్థిక సహాయం

ప్రజాభూమి కొయ్యలగూడెం:

మండలంలోని రాజవరం గ్రామం నందు తోటసాని సత్యనారాయణ భవానిల ఇల్లు ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై దగ్ధమైన కుటుంబం మొత్తం నిరాశ్రయులుగా రోడ్డున పడ్డ కుటుంబాన్ని రాజవరం వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని నింపారు.ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 20 వేల అందించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి విష్ణు మాట్లాడుతూ ఇలాంటి అగ్నిప్రమాదం జరగడం ఎంతో దురదృష్టకరమని ఈ సంఘటనపై పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దృష్టికి తీసుకువెళ్ళమని ఈ విషయంపై ఆయన ఎంతో బాధను వ్యక్తం చేశారని ఆ కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు



## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### : వైద్య అధికారిని డా : ఎస్ శ్రీ వాసవి.

పోడూరు ప్రజాభూమి ప్రతినిధి

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ ఎస్ శ్రీ వాసవి తెలియజేశారు.కల్నల్ డిఎస్ రాజు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసిపిఎన్డి టి )పై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ ఎస్ శ్రీ వాసవి మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టం గర్భం ధరించడానికి ముందుగానే గర్భం ధరించిన తర్వాత గాని పుట్టబోయే బిడ్డ యొక్క లింగం ఎంపిక నిర్ధారణను నిరోధిస్తుందని పేర్కొన్నారు.ఈ చట్ట ప్రకారము లింగ నిర్ధారణ చేయు సామర్థ్యం ఉన్న ఏ యంత్రమైన వైద్యశాల అయినా సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వద్ద తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు.అలాగే సంబంధిత గర్భిణీకి గాని ఆమె బంధువులకు గాని ఏ విధముగా అయినా మాటలు ద్వారా లేదా సైగల ద్వారా ఏ రూపంలో అయినా పుట్టబోయే బిడ్డ లింగ వివరాలను వెల్లడించడం నిషేధమని తెలియజేశారు. మీడియా ద్వారా గాని లింగ నిర్ధారణకు సంబంధించిన ప్రకటనలు చేసేందుకు ఎవరికి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు.ఈ చట్టంలోని నిబంధనలు మొదటి సారి ఉల్లంఘించిన వైద్యులు/ నిపుణులుకు ఇతరులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధించబడుతుందని. తదువరి



ఉల్లంఘనకు యాభై వేల రూపాయల జరిమానాతో బాటు ఐదేళ్ల జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని. తెలిపారు. అంతేకాకుండ లింగనిర్ధారణ పరీక్షలు చేసి వివరాలు చెప్పమని అడిగిన, అడగవంని ప్రోత్సహించిన అటువంటి వారికీ చెప్పిన వారికి మొదటి తప్పుకు చట్టప్రకారం 3 సం.ఎలు జైలు శిక్ష మరియు 50 వేలు జరిమానా విధించబడుతుందని.ఇదే నేరం తదుపరి చేసినట్లైతే 5 సం.ఎలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు.ఈ నేరాన్ని చేసిన డాక్టరుకు పై శిక్షలతో పాటు వారి వైద్య పట్టా భారత వైద్య మండల్ నందు మొదటి తప్పుకు 5 సం.ఎలు నిలిపివేయబడుతుంది తదుపరి చేసినట్లైతే పూర్తిగా రద్దు చేయబడుతుందని అన్నారు.ఆడపిల్లల సంఖ్యను పెంచాలని ఆడ, మగ, సమతుల్యాన్ని సాధించాలని ఈ సందర్భము గా తెలిపారు ఈ కార్యక్రమములో ఐసిడిఎస్ ప్రాజెక్టుడిపిఓ ఎం ఉమా,సిహెచ్ఓ రమేష్ రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ మోహన రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం, 4 సెప్టెంబర్, 2025


## నిమజ్జనోత్సవానికి అందరూ సహకరించాలి -భారీ పోలీసు బందోబస్తు

### -అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ మళ్లింపు
### -డ్రోన్, సీసీ కెమెరాలతో గట్టి నిఘా -శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వినాయక పర్వదినాన్ని పురస్కరించుకొని హిందూపురం పట్టణంలో నెలకొల్పిన వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ఏర్పాటుచేసిన బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు తదితర అంశాలపై ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడారు. గురువారం హిందూపురం పట్టణంలో ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ట్రాఫిక్ మళ్లించడం జరిగిందన్నారు. నిమజ్జనానికి 1,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. నిమజ్జనం ప్రారంభమైనప్పటి నుండి ముగిసేంత వరకు డ్రోన్, సిసికెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగేలా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు.ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా పోలీసులకు సహకరించాలని కోరారు. హిందూపురం పట్టణంలో గురువారం జరిగే వినాయక విగ్రహాల శోభాయాత్ర ఊరేగింపు సందర్భంగా జిల్లా పోలీసుశాఖ పటిష్టమైన పోలీస్ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తెలిపారు.



భారీ పోలీసు బందోబస్తు...పట్టణంలో జరిగే నిమజ్జనానికి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీ 1, డిఎస్పీలు 5 మంది, సిఐలు 33 మంది, ఎస్సైలు 63 మంది, ఎఎస్సై, హెడ్ కానిస్టేబుళు 170 మంది, పోలీసు కానిస్టేబుళ్లు 316, ఏపీఎస్పీ ప్లటూన్ లు 4, ఎఆర్ సెక్షన్లు, మహిళా పోలీసులు 49 మంది, హోంగార్డులు 210 మంది, స్పెషల్ పార్టీ పోలీసులు మొత్తం 1000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.. విగ్రహాల ఊరేగింపు వాహనాలపై చిన్నపిల్లలు ఉండకుండా, ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన చేసే సమయంలో పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అల్లరి మూకల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు.అనుమానిత వస్తువులు, వ్యక్తులు తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా హిందూపురం పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టడం జరిగిందని ఈ విషయాన్ని వాహనచోదకులు, ప్రయాణికులు గమనించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ మీట్ లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్



ప్రజాభూమి, అనంతపురము

న్యూఢిల్లీలో బుధవారం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

### -పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, అధికారులు
### -నిమజ్జనానికి మూడు భారీ క్రేన్లు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వినాయక చవితి పండుగలు పురస్క రించుకొని హిందూపురం పట్టణ వ్యాప్తంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం గురువారం జరగనుంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా పట్టణంలో గుంతలు పడిన రహదారులను తాత్కాలికంగా గుంతలు పూడ్చారు. అదే విధంగా భారీ వినాయక విగ్రహాల ఊరేగింపు కు అంతరాయం లేకుండా రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. బుధవారం ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రలతోపాటు వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. ప్రధానంగా విగ్రహాల నిమజ్జనం చేసే గుడ్డం కోనేరు వద్ద ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనం చాలా పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా గుడ్డం కోనేరు నందు చుట్టూ విద్యుత్ దీపాలంకరణ, బారికేడ్లు ఏర్పాటు చేసామని, కోనేరు లో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి ప్రత్యేకంగా మూడు క్రేన్లను తెప్పించడం జరిగిందని తెలిపారు. కోనేరు నిండా నీరు నింపి నీటి తెప్పలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గణేష్ విగ్రహాలను కోనేరులో నిమజ్జనం చేసే మున్సిపల్ సిబ్బందికి లైఫ్ జాకెట్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, కౌన్సిలర్ రాఘవేంద్ర, ఈర్షాద్ అహమ్మద్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, దుర్గా నవీన్, బేవినహళ్లి ఆనంద్ కుమార్, అన్వర్, తెలుగు మహిళ నాయకురాలు పరిమళ, వెంకటలక్ష్మి, మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. జనార్దన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం

### మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంకింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రోత్సాహంతో యువతకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు మంత్రి నియోజక వర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలోని డిగ్రీ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ సూచనలతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్, నంద్యాలలో ప్రత్యేక ఉచిత బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది అని తెలిపారు.బ్యాంకింగ్ రంగంలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలను కల్పించి,వారి భవిష్యత్తు ఉజ్వలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతిపాదించారు అని తెలిపారు.దేశవ్యాప్తంగా ఇప్పటికే అనేకమంది నిరుద్యోగ యువతను విజయవంతమైన బ్యాంకు అధికారులుగా తీర్చిదిద్దిన శ్రీ గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ ద్వారా ఈ శిక్షణ అందించబడనుంది.అని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 16వ తేదీన ఒక ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది.ఆ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, ఉద్యోగం సాధించే వరకు వారికి ఉచిత భోజన,వసతి, మరియు ప్రొఫెషనల్ శిక్షణ అందించనున్నారు అని అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ శిక్షణ ద్వారా స్థానిక యువతకు ఉన్నతమైన జ్ఞానం, నైపుణ్యం, మరియు బ్యాంకింగ్ రంగంలో మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం మరియు ప్రవేశ పరీక్షలో పాల్గొనడానికి మల్లికార్జున 79982 56789, నరేంద్ర 94904 42576 నంబర్లను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకానికి రాయలసీమ సాహితీ సేవారత్నం పురస్కారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ సభ ఘనంగా జరిగింది. జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా ముస్లిం లెజెండ్స్ పుస్తక రచయిత కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పుస్తకాన్ని పరిచయం చేస్తూ భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశ భక్తుల పాత్ర ను పరిచయం చేస్తూ దేశ చరిత్రలో ముస్లిం దేశభక్తుల చరిత్ర లేనిదే దేశ చరిత్ర సంపూర్ణం కాదని పేర్కొన్నారు. అణ్వాయుధాలు నిర్మించిన అబ్దుల్ కలాం హిందూ, ముస్లిం ల ఐక్యతను ఆకాక్షించి దేశ విభజనను వ్యతిరేకించిన అబుల్ కలాం ఆజాద్ పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడి పదవి ఆశచూపినా తిరస్కరించిన బ్రిగేడియర్ ఉస్మాన్ గా తెలిపారు. విమానాయాన చీఫ్ ఇద్రీస్ హసన్ లతీఫ్, భారత మిలిటరీ చీఫ్ అతా హస్నైన్, పరమవీరచక్ర అబ్దుల్ హమీద్ షహీద్, అశ్వాకుల్లా ఖాన్, అజీమ్ ప్రేమ్ జీ లాంటి దేశనిర్మాణం, దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశసుస్థిరత, అఖండ భారత నిర్మాణం కోసం దేశం లో మట్టిగా కరిగి పోయే ముస్లిం దేశ భక్తుల పాత్ర పై ఈ పుస్తకం నిర్మాణం జరిగిందని తెలిపారు. ముస్లిం యువతీ, యువకులు దేశ భవిష్యత్తు కోసం 40 కోట్ల ముస్లిం లు అవసరమైతే అఖండ భారత నిర్మాణానికి ప్రాణత్యాగాలకు సిద్ధం కావాలని, మత సామరస్యం పరమత సహనం సోదర భావ నిర్మాణం కోసం నడుం కట్టాలని పిలుపు నిచ్చారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకానికి రాయలసీమ సాహితీ రత్నం పురస్కారం 2025 ను ప్రముఖులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.హెచ్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు హనుమంతు, డాక్టర్ మంజుల, ఎంపీడీవో నాగభూషణం, న్యాయవాది హేమాద్రి, డాక్టర్ విజయలక్ష్మి, సుధాకర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, స్వామిదాస్, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, కార్మిక శాఖ అధికారి శివప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

## భారత క్రీడాకారులుగా ఎదగాలి

### క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని, భవిష్యత్ కాలంలో భారత క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సూచించారు. స్థానిక ఆర్ డి టి స్టేడియంలో బుధవారం ఉదయం జరిగినఏ సి ఏ అండర్ - 19 క్రికెట్ టోర్నీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్ర ప్రెసిడెంట్ వర్సెస్ బరోడా జట్ల మధ్య నిర్వహించిన మ్యాచ్ కు టాస్ ద్వారా టోర్నీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టీంల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, అనంత వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో భవిష్యత్తు భారతదేశ క్రీడాకారులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఏసీఏ అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ప్రారంభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులకు ఈ టోర్నీ ఎంతో దోహదం చేస్తుందని తమ క్రీడా ప్రతిభ పటావాలతో రాణించడం ద్వారా భవిష్యత్తు క్రీడాకారులుగా ఎదిగేందుకు ఎంతో అవకాశాలు ఉంటాయన్నారు. అండర్ 19 క్రీడా పోటీలు భవిష్యత్తును మలుపు తిప్పే క్రీడా పోటీలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి భీమ లింగారెడ్డి, ఏ సి ఏ జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ అచ్యుతారావు, సెలెక్టర్ లీలా మోహన్ రెడ్డి, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, మాజీ రంజీ ప్లేయర్ సురేష్, ఎడిసిఎ నెంబర్ టీవీ చంద్రమోహన్ రెడ్డి, కోచ్లు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చండి



గుంతకల్లు, ప్రజా భూమి ప్రతినిధి(గుత్తి):

యూరియా కొరత తీర్చి రైతులకు ఉపశమనం కల్పించాలని వైఎస్ఆర్సిపి అనుబంధం ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం కిష్ట పాడు వద్ద నిర్వహించిన సమావేశంలో వైఎస్ఆర్సిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడారు. పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూరియా కొరత తీర్చి రైతులకు ఉపశమనం కల్పించాలని కోరారు. రైతు పండించిన ఒక్క పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు.ముఖ్యంగా రాయలసీమలో ప్రధానంగా పండించే ఉల్లి, మిరప, టమోటా, చీనీ, నిమ్మ దళితర ధాన్యాలకు గిట్టుబాటు ధర లేక రైతు కుదేలు అవుతున్నా రన్నారు. ప్రభుత్వం వెంటనే ఎకరాకు ఇరవైవేల రూపాయలు పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ప్రభుత్వమే రైతుల తరఫున చెల్లించాలి.కొన్ని మండలాల్లో అధిక వర్షాలు, కొన్ని మండలాల్లో తీవ్ర వర్షాభావం వలన రైతులు దిక్కుతోచని పరిస్థితి లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఇలానే రైతులను పట్టించుకోకపోతే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మ రెడ్డి, సుబ్బు ఆచారి, వెంకటేశ్వర రెడ్డి , జ్ఞానేశ్వర్,హరీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణం, మండల స్థాయి బీజేపీ సమావేశంలో అభివృద్ధి ప్రణాళికలపై విస్తృత చర్చ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ధర్మవరం పట్టణ బీజేపీ మండల సమావేశం ను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు నిర్వహించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు సత్యసాయి బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు లు పట్టణ, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి వార్డు,ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధర్మవరం పట్టణం, మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృత స్థాయిలో జరుగుతున్నాయని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు ప్రధాన ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తి అయ్యాయని, మరికొన్ని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ధర్మవరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో 23 లక్షలతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సిసి రోడ్ల నిర్మాణం,5 లక్షల హెచ్డిఎస్ ఫండ్స్తో ప్రాథమిక వసతుల నిర్మాణం, పోతుకుంట బీసీ కాలనీలో 10 లక్షలతో ఆర్వో ప్లాంట్ ప్రారంభించడం, ధర్మవరం పట్టణంలోని బీసీ, ఎస్సీ హాస్టళ్లలో 50 ఎల్ పి హెచ్ సామర్థ్యం గల ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా పరిశుభ్రమైన త్రాగునీరు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,రూరల్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా,జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు,బిజెపి నాయకులు శ్యామ్ రావు,మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, గిర్రాజు నగేష్, నాగభూషణ, లక్ష్మీనారాయణ, కొండయ్య చౌదరి, చింతలపల్లి రమేష్, శేఖర్ రెడ్డి ధనుంజయ,వడ్డే శ్రీనివాసులు, చంద్రమౌళి, మల్లికార్జున,చిన్న లింగమయ్య, నారప్ప,బోయ నరసింహులు, రాధమ్మ,శారదమ్మ, నాగరత్నమ్మ, వరలక్ష్మి,ఓం ప్రకాష్,మహేష్ ప్రజాపతి,చంద్ర మహేష్,పట్టణ మరియు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాంచజన్యలో ఘనంగా ఓనం వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో బుధవారం ఓనం పండుగను పాఠశాల అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాసులు, కరస్పాండెంట్ డి.ఎస్ నందకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు కేరళ సాంప్రదాయ దుస్తులను ధరించి ఆటపాటలతో అందరినీ అలరించినారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ, భారతదేశం అనేక సంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రజల తొలి పండుగ ఓనం అన్నారు. ఈ పండుగ రోజు సుపరిపాలనా దక్షత గల మహాబలి కేరళకు తిరిగి రావడాన్ని సూచిస్తుందని ఆయన చెప్పారు. చక్రవర్తిని పూజించడం మూలంగా రాష్ట్రం స్వర్ణ యుగం అవుతుందని ప్రజల ప్రగాఢ విశ్వాసమని తెలియజేశారు. గత 1961 లో ఈ పండుగకు జాతీయ గుర్తింపు లభించిందని, విద్యార్థి దశలోనే మన దేశంలో జరిగే పండుగలపై అవగాహన కలిగి ఉండి పరమత సహనాన్ని పాటించి జాతీయ సమైక్యతతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, పరిపాలనాధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహ ప్రధాన ఉపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కేరళ సాంప్రదాయ దుస్తులలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ సభ

గుంతకల్లు, ప్రజాభూమి ప్రతినిధి



గుంతకల్లు పట్టణంలోని ఎస్కేపి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ సభ ఘనంగా నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐపీఎస్ అధికారి గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక రచయిత కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పుస్తకాన్ని పరిచయం చేస్తూ భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశ భక్తుల పాత్ర ను పరిచయం చేస్తూ దేశ చరిత్రలో ముస్లిం దేశభక్తుల చరిత్ర లేనిదే దేశ చరిత్ర సంపూర్ణం కాదని భారత దేశ నిర్మాణం కోసం ముస్లిం లు దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో ఎనిమిది లక్షల ముస్లిం సమాజం అశువులు బాసారని ఇక్కడే పుట్టి ఇదే మట్టిలో కలిసి పోయారని పేర్కొన్నారు. పుస్తక పరిచయం అనంతరం విశేష సేవలు అందించిన వారికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాయలసీమ సేవరత్న అవార్డులను టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫరూఖ్ ఖాన్ డిహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హనుమంతు, ఇన్చార్జి ఎంపీడీవో నాగభూషణం, ఏపీజీబీ హేమాద్రి, విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమారి, పెరవలి పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, ఎంఆర్పిఎస్ నాయకుడు స్వామిదాస్, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, లేబర్ ఆఫీసర్ శివప్రసాద్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రాము, కసాపురం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఓబులేష్ తదితరులకు అంద చేయడం జరిగింది. వజ్రకరూరు ప్రిన్సిపల్ గంగాధర్ ఎస్కేపి కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ జనవిజ్ఞాన వేదిక నాయకులు లక్ష్మీప్రసాద్ యాదవ్ నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

### -నాసిరకం బియ్యాన్ని ఉపయోగించడం తగదు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం హిందూపురం పట్టణ కన్వీనర్ పవిత్ర మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన ప్రారంభించిందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సన్నబియ్యాన్ని సరఫరా చేసి వాటిని విద్యార్థులకు వండి పెట్టాలని చెప్పినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో దీనికి భిన్నంగా నాసిరకం బియ్యంతో వండిన అన్నాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వడ్డిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని కోరారు. విద్యార్థినులకు ఇచ్చే కోడిగుడ్లు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయని, మంచి కోడిగుడ్లను ఇచ్చేలా చూడాలని సూచించారు. పాఠశాల ఆవరణలో వంటగది లేకపోవడం వల్ల ఎక్కడో వండిన ఆహారం తీసుకువచ్చి పాఠశాల విద్యార్థినిలకు వడ్డిస్తున్నారని, వంటగదిని ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. నాణ్యమైన భోజనాన్ని అందించక పోవడంతో దాదాపు 50 శాతం మంది ఇంటి నుండి లంచ్ బాక్స్ లు తీసుకొని వచ్చి తింటున్నారని వాపోయారు. నాణ్యమైన భోజనం అందించకపోవడం వల్లే విద్యార్థులు ఇంటి నుండి లంచ్ బాక్స్ లు తీసుకొని వచ్చి తింటున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం ప్రతినిధులు శిరీష, సవీంద్ర, గౌరీశంకర్, వంశీ, అజయ్, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
గురువారం, 4 సెప్టెంబర్, 2025

# ఒంటిమిట్ట మండలానికి ప్రాణాధారం శ్రీరామ ఎత్తిపోతల పథకం దీన్ని పూర్తి చేయడం నా లక్ష్యం

## రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండల సభ భవనంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం అభివృద్ధి, సంక్షేమ అంశాలతో సందడిగా సాగింది. ఈ సమావేశానికి రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి ఆతిథ్యమిచ్చారు. జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ నల్లగుండు లక్ష్మీదేవి, భోగా గీతాదేవి,ఎంపీడీవో సుజాతతో పాటు మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొని మండల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.జగన్మోహన్ రాజు శాఖల పనితీరుపై సమీక్ష జరిపారు. మాధవరం గ్రామంలో భూమి పట్టాలు ఉన్నా ఇప్పటికీ స్థలాలు చూపకపోవడంపై ఆయన రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. పట్టాలు ఉన్న వారికి తక్షణమే స్థలాలను చూపాలని ఆదేశించారు. అలాగే అక్రమ లేఔట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ పనుల విషయంలో ఎస్టిమేషన్‌లు సిద్ధం




చేసి ఆలస్యం చేయకుండా పంపాలని కోరారు. ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే శ్రీ రామ ఎత్తిపోతల పథకం కోసం 12 కోట్లతో ఎస్టిమేషన్‌లు ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. మండల అభివృద్ధి అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన నుంచే ఒంటిమిట్ట అభివృద్ధి పుట్టిందని జగన్మోహన్ రాజు, అన్నారు "ఒంటిమిట్ట మండలానికి ప్రాణాధారం శ్రీరామ ఎత్తిపోతల పథకం దీన్ని పూర్తి చేయడం నా లక్ష్యం. పథకం అమలు ద్వారా రైతులు, వ్యవసాయరంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కొత్త ఊపిరి పీలుస్తాయి" అని నొక్కి చెప్పారు. జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్ర అధికారిక దేవస్థానం అయిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. అలాగే మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. అర్హత కలిగిన ఎవరూ నష్టపోకూడదు. ప్రతి పథకం లబ్ధిదారులకు చేరాలి" అని ఆయన పిలుపునిచ్చారు.జగన్మోహన్ రాజు ఇంకా మాట్లాడుతూ,"పేదల లేని ఆంధ్రప్రదేశ్‌ను చూడాలనే లక్ష్యంతో చంద్రబాబు ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచే ఒంటిమిట్ట అభివృద్ధి పుట్టింది. ఒంటిమిట్టకు ఆధ్యాత్మిక పర్యాటకానికి కావాల్సిన అన్ని వసతులు ఉన్నాయి. మాధవరం చేనేత బ్రాండింగ్‌ను రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయాలి. ఒంటిమిట్ట చెరువు సుందరీకరణ పనులను టీటీడీ బాధ్యతగా తీసుకుంది. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు" అని విశ్వాసం వ్యక్తం చేశారు చివరగా ఆయన,"భుజం భుజం కలుపుదాం ఒంటిమిట్ట అభివృద్ధిలో అందరం భాగస్వాములవుదాం. సంక్షేమం, అభివృద్ధి, ఆధ్యాత్మిక పర్యాటకం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థఈ నాలుగు స్తంభాలపై ఒంటిమిట్ట బలంగా నిలుస్తుంది" అని పిలుపునిచ్చారు.

## రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశే ఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పులివెందుల లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆపదలో ఉన్నవారిని రక్షించడానికి స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువత, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వీరి సేవా తత్పరత నిజమైన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు.మీ త్యాగమే వైఎస్సార్ ఆశయాలకు నిజమైన నివాళి అన్నారు.

## సీఐ ని కలిసిన టిడిపి నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల అర్బన్ సిఐగా బుధవారం బాధ్యత లు చేపట్టిన సీతారామిరెడ్డిని టిడిపి నాయకులు హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లగారి భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, కాశీం వల్లి లు ఆయనను తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి దుశాల్వా తో సత్కరించి మేమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా సిఐమాట్లాడుతూ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగులపై ఉక్కు పాదం మోపుతామ న్నారు.

## పులివెందుల అర్బన్ సీఐగా సీతారామిరెడ్డి బాధ్యతలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐగా సీతారామిరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సీఐగా పనిచేసిన చాంద్ బాషాను నంద్యాలకు బదిలీ చేయగా ఆయన స్థానంలో కడప రిమ్స్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సీతారామి రెడ్డి పులివెందులకు బదిలీ అయ్యారు.ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ మట్కా,జూదం, క్రికెట్ తదితర సాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

## ప్రతి వ్యక్తీ బీమా చేయించుకోవడం అవసరం: డా. పసుపులేటి శంకర్




ప్రజాభూమి ఒంటిమిట్ట:

ప్రతి మనిషీ తన భవిష్యత్‌ను ఆర్థికంగా సురక్షితంగా ఉంచు కోవాలంటే బీమా చేయించు కోవడం అవసరం అని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డా. పసుపులేటి శంకర్ అన్నారు, కడప ఐఎంఏ హాల్ లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు నిర్వహించిన "సెన్సేషనల్ సెప్టెంబర్ 2025" కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు ఈ సందర్భంగా డా. శంకర్ మాట్లాడుతూ,బీమా అనేది ప్రతి మనిషికీ అవసరమైన రక్షణ కవచం. బీమా ఏజెంట్లు వినియోగదారులకు వాస్తవాలను అర్థవంతంగా వివరించి, వారికి సరైన బీమా పాలసీలు సూచించాలి.అప్పుడే సంస్థపై నమ్మకం పెరుగుతుంది, ప్రజలకు భద్రత లభిస్తుంది,అని అన్నారు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీఈఓ, శ్రీ రమేష్ గారు మాట్లాడుతూ,చిన్న మొత్తాల్లో బీమా సేవలందించే సంస్థలలో శ్రీరామ్ లైఫ్, రాయలసీమ ప్రాంతంలో మొదటి స్థానంలో నిలిచిందన్న గర్వం మాకు ఉంది. ప్రజల నమ్మకమే మా బలం అని వివరించారుసంస్థ డీజీఎం, మునిరత్నం నాయుడు మాట్లాడుతూ కడప జిల్లా బీమా రంగంలో అభివృద్ధి చెందడానికి మరింత అవకాశాలు ఉన్నాయి. ఇందులో సంస్థ పాత్రను విస్తరించేందుకు ప్రతి ఏజెంట్ కృషి చేయాలి"అని పేర్కొన్నారు కార్యక్రమంలో ఆర్ఎం శ్రీనివాసులు, బియ్యం,శేషారెడ్డి, ఉమ్మడి కడప జిల్లాకు చెందిన ఏజెంట్లను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు కార్యక్రమ ముగింపులో డా. పసుపులేటి శంకర్ ని ప్రత్యేకంగా సన్మానిస్తూ, ఆయన చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒంటిమిట్ట మండల సమస్యల పరిష్కారానికి నారా లోకేష్‌కి వినతిపత్రం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల అభివృద్ధికి సంబంధించి స్థానిక సమస్యలను పరిష్కరించాలనే కోరుకుతో టెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నేత, రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య సెప్టెంబర్ 2వ తేది రాత్రి కడప విమానాశ్రయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా నారా లోకేష్ స్పందిస్తూ, సమస్యలపై మరింత వివరాలు తెలుసుకునేందుకు విజయవాడలో తనను కలిసి సమావేశమవాలని వెంకట నరసయ్యకి సూచించారు. మండలంలోని ప్రధాన సమస్యలపై లోతుగా చర్చించి, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు కనుగొనడానికి చిత్తశుద్ధితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు ఒంటిమిట్ట చెరువు సమస్యపై ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా నరసయ్య గారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలానికి జీవనాధారంగా ఉన్న ఒంటిమిట్ట చెరువు శాశ్వతంగా నిలబడేందుకు తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా, ఇనుప గొట్టాలతో 3 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా చెరువుకు నిరంతర నీరు అందించేలా చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు ఈ పనికి కావలసిన నిధులు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నుంచి మంజూరు అయ్యేందుకు అవసరమైన అధికారిక ఆదేశాలను ఇస్తూ నారా లోకేష్ ని కోరారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే క్రమంలో టీడీపీ నాయకత్వం చురుకుగా వ్యవహరిస్తోందని చెప్పారు చిరస్మరణీయమైన స్పందనవినతిపత్రాన్ని స్వీకరించి, వ్యక్తిగతంగా సచివాలయానికి రావాలని పిలుపునిస్తూ, సమస్యలపై ముఖాముఖి చర్చకు ఆహ్వానం పలికిన నారా లోకేష్ గారి స్పందన ఎంతో హర్షించదగినదిగా, "ఆయన చూపిన చిత్తశుద్ధి ఈ ప్రాంత ప్రజలకు ఆశాజనకంగా ఉంది" అని కొమరా వెంకట నరసయ్య అభిప్రాయపడ్డారుఒంటిమిట్ట మండల ప్రజల తరపున సమర్పించిన ఈ వినతిని కార్యాచరణకు తీసుకెళ్లేలా టీడీపీ నేతలు అనుసరిస్తున్న విధానాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## రైతులకు పంట నమోదు తప్పనిసరి

### వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




రైతులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అచ్చి వెల్లి గ్రామములో మండలవ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి అధ్యక్ష తన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ లో ముఖ్యమైన పంట నమోదు కార్యక్రమాన్ని రైతులం దరు రైతు సేవ సిబ్బంది ని సంప్రదించి తమవంతు బాధ్యత గా చేపించు కోవాలని తెలిపారు.పంట నమోదు చేపించుకొన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలు వర్తిస్తాయని తెలిపారు. అలాగే ఈ క్రాప్ గడువు ఈ నెల వరకు పొడిగించారని, కనుక రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు జిప్సం, పనిముట్లు కావాలన్న వారికి తెలియజేస్తే ప్రభుత్వం ద్వారా సరఫరా చేస్తామని అన్నారు ఏఈఓ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రైతులు విత్తన ఎంపికను మొలక శాతం 85 శాతం తప్పని సరిగా ఉండాలి కాబట్టి వాటిని ల్యాబ్ ద్వారా మేము తెలియజేసి చెప్పడం జరుగుతుందన్నా రు. రైతులు ఉచితంగా వాటిని పులివెందుల ల్యాబ్ లో టెస్టింగ్ చేయించుకుని మంచి విత్తనాన్ని, ఎరువులనువిత్తు కోవాలని వాటిని మీరు సద్విని చేసుకోవాలని ఆయన అన్నారు పంటల తెగుళ్ళకు పురుగులకు పురుగుమందు లు వాడకుండా కషాయాలు వాడుకోవడం వల్ల మంచి నాణ్యమైన ఆహారాన్ని మనం అందించిన వాళ్ళమవుతామని ఇది ప్రతి ఒక్క రైతు కూడా పాటించి భావితరాలకు నాంది పలకాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ జడ్పీటీసీ నిధులతో పలు అభివృద్ధి పనులు బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి

### -పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేయాలి




ప్రజాభూమి ,వేముల

మండలం లోని అన్ని గ్రామాలల్లో ఎంపీపీ, జడ్పీటీసీ నిధులతో మండలం లో పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక చొరవ చూపినట్లు జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ, పేర్కొన్నారు.బుదవారం ఉదయం మండలం లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సభాభవనం నందు ఎంపిడిఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు మండల లోని అన్ని పంచాయతీ లలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు.అధికారులు ప్రజలకు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని అలా చేయని పక్షం లో కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.సంవత్సరాలు గడుస్తున్న అర్హులైన వారికి వితంతు పెన్షన్ల ను అధికారులు అమలు చేయలేక పోతున్నారు అని అన్నారు.సర్పంచ్ లు ఎంపీటీసీ లు అధికారులు చొరవ తీసుకుని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు,ఎంపీపీ జడ్పీటీసీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులుచేస్తున్నట్లు వివరించారు. ముఖ్యముగా త్రాగునీరు,స్కూల్ లు అంగన్వాడీ కేంద్రాలకు ,హాస్టల్ లకు మౌలిక సదుపాయాలు కల్పించాలనీ అధికారులను ఆదేశించారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. గ్రామాలలో వీధిలైట్లు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. రైతు సోదరులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని సూచించారు, అంతేకాకుండా రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పు స్పింక్లర్స్ అందిస్తున్నట్లు తెలిపారు, ఎక్కడ అయిన రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిస్కరిస్తాము అని అన్నారు. ఆర్డబ్ల్యు ఏస్ ఏ ఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ అయిన తాగునీరు సమస్య ఉంటే తమ దృష్టికి తీసుక రావాలని కోరారు.అంతే కుండా ప్రతి అధికారి తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎవరైనా సమయ పాలన పాటించ కుండా విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. అలాగే మండల పంచాయతీ రాజ్ ఏ ఈ అబ్దుల్లా మాట్లాడుతూ మండలం లో వివిధ నిధులతో చేపట్టిన పనుల వివరాలను సభదృష్టికి తీసుకువచ్చారు. ఏ పి యం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి డ్వాక్రా రుణాలు విరివిగా అందిస్తాం అని,అలాగే సబ్సిడీ ద్వారా అందించే సోలార్ల ను ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల స్థాయి అధికారులు , పాల్గొన్నారు

## అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం

### జాతీయ సమావేశాలు జయప్రదం చేద్దాం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

కడప నగరంలో ఈ నెలలో జరగబోయే జాతీయ సమావేశాల కరపత్రాలను బుధవారం ఉదయం ఒంటిమిట్ట గ్రామంలో మహిళ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ నాగ రాణి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు నాగరాణి వ్యసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే నరసయ్యలు. మహిళ రాష్ట్ర నాయకురాలు నాగరాణి మాట్లాడుతూ ఒంటిమిట్ట గ్రామ పొలంలో భూములు లేని పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ భూ పంపిణీ చేయలేదన్నారు కూటమి ప్రభుత్వమైన పేదలకు భూ పంపిణీ చేపట్టాలన్నారు. జాతీయ సమావేశాలు 2025 సెప్టెంబర్ 8,9,10, కడప నగరంలో జరుగుతాయి అన్నారు సమావేశాలుకు సిపిఎం,ఎంపీలు,ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు ఎమ్మెల్యేలు జాతీయ నాయకత్వం హాజరవుతారు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కార్యకర్తలు సాంబయ్య, సుమతి, ఈశ్వరమ్మ నాగలక్ష్మి మురళి వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవాలను జయప్రదం చేద్దాం

### - జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగాఅవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం పౌష్టికాహార పక్షోత్సవాల సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఓ విశేష కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో "మన పిల్లలే మన ఆస్తి %–% భవిష్యత్తు, వారి ఆరోగ్యాలను కాపాడుకుందాం" అనే నినాదంతో ప్రత్యేక కరపత్రాలను ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దివ్య రాణి గారు విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడిన డా. దివ్య రాణి గారు, పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణ లో పౌష్టికాహార ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు. తగిన ఆహారం తీసుకోకపోతే చిన్నారులు రక్తహీనత, బలహీనత, అభివృద్ధిలో లోపాలు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు లోనవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై చిత్తశుద్ధితో దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సమీర్ బాష మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం కేవలం కుటుంబాల బాధ్యత కాదు. ఇది సమాజం మొత్తానిదే. ప్రతి ఇంట్లో శాస్త్రీయ అవగాహనతో పౌష్టికాహారపు అలవాట్లను పెంపొందించాలి. మన సంప్రదాయ ఆహార పదార్థాలు, ముఖ్యంగా చిరుధాన్యాలు (సజ్జలు, రాగులు, కొర్రలు, అరిగలు మొదలైనవి) మానవ శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి పిల్లలకు బలాన్నీ, రోగనిరోధక శక్తినీ పెంపొందించేలా చేస్తాయి," అని తెలిపారు

## అస్తవ్యస్తంగా ఉన్న వేంపల్లె రోడ్డు పనులకు నిధులు కేటాయించండి

### - మంత్రిని కోరిన మండల కన్వీనర్

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లెలో గత ప్రభుత్వ పాలనలో రోడ్డు పనులు చేసి మధ్యలో పనులు ఆపి వేయడంతో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయాని కాబట్టీ మధ్యలో ఆగి పోయిన రోడ్డు పనులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ ల మంత్రి నారా లోకేష్ ను టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రి మండలంలో ఉన్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి కలిసి సమస్యలపై వివరించారు. వేంపల్లెలోని ప్రధాన రహదారిలో పనులు నిలిచి పోవడంతో దుమ్ము, ధూళితో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. నిధులు మంజూరు చేసి పనులు త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలు, వ్యాపారులు అనారోగ్య పాలు కాకుండా ఉంటారని చెప్పారు. రోడ్డు పనులు పూర్తి కాకుండా పోవడంతో వాహనదారులు కూడ చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే జిఎన్ఎస్ఎస్ కాలువ నుండి ముచ్చుకొన చెరువుకు నీటి తెప్పించే పనులు కూడ నత్తనడకన సాగు తున్నట్లు తెలిపారు. జిఎన్ఎస్ఎస్ కాలువ నుండి ముచ్చుకొన చెరువుకు నీళ్లు వస్తే రైతులకు చాలా ప్రయోజన కరంగా ఉంటుందని అ పనులు కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కూడ పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కూడ తమ దృష్టికి తీసుకొచ్చినట్లు మంత్రికి ఆయన గుర్తు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయయించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు రామముని రెడ్డి తెలిపారు. అలాగే ముచ్చుకొన చెరువుకు కూడ నీటీ సరఫరా చేసి రైతులకు ప్రయోజనం కలిగిస్తానని హామీ ఇచ్చారని ఆయన చెప్పారు.

## రైతులు ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే పంట నమోదు ప్రామాణికం

### మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు




రైతులు ప్రభుత్వ పథకాలలబ్ధి పొందాలంటే పంట నమోదు ప్రామాణికంగా ఉంటుంది అని వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెన్నారెడ్డి పల్లె, బొందలకుంట గ్రామంలో బుధవారం పొలంపిలుస్తోంది, కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఏవో మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అలాగే రైతులు రసం పీల్చే పురుగుల నివారణకు జిగురు అట్టలను పొలము లో పంట కంటే అడుగు ఎత్తులో అమర్చుకోవాలి అన్నారు.వేప నూనె ద్రావణాన్ని అన్ని పంటలకు విరివిగా పిచికారి చేసుకుంటే పురుగు ఉధృతి లేకుండా నివారించుకోవచ్చును అన్నారు. గ్రామంలో సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించి అనంతరం కోత జరిగే విధానాన్ని పరిశీలించారు.కోత తరవాత గింజల్లో తేమ శాతం అధికంగా లేకుండా నీడలో అరబెట్టుకోవాలి అని సూచించారు.తదుపరి బొందలకుంట గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పంట సాగు వివరాలు తెలుసుకుని అనంతరం గ్రామంలో సాగు చేసిన కంది పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు రైతులకు తెలిపారు.రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట సాగు వివరాలు తెలిపి పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి అన్నారు.అలాగే పకృతి వ్యవసాయ పద్ధతులను గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ పి.కన్నా, పకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట లక్ష్మీ ,రాధిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ శిక్షణ తరగతులు పూర్తి - ఎంపీడీవో రాజు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆలమూరు మండలం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల ఉపాధి కోసం నిర్వహించిన మూడు నెలల కుట్టు మిషను శిక్షణ తరగతులు విజయవంతంగా నేటితో పూర్తయినట్లు ఎంపీడీవో ఏ. రాజు తెలిపారు. మండలంలోని చొప్పెల్ల రైతు భరోసా కేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి, ఇంతవరకు తయారు చేసిన డ్రెస్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు పొందిన ఈ శిక్షణ ద్వారా మీ కుటుంబానికి ఉపాధి మెరుగుపరుచుకోవాలని సూచించారు. మహిళలు సొంతంగా వ్యాపారం చేయడానికి వీలుగా ప్రభుత్వం ఇటువంటి ఉపాధి పనులు కల్పిస్తుందని ఎంపీడీవో రాజు వివరించారు. అనంతరం ఎంపీడీవో రాజు మహిళలకు శిక్షణ ఇస్తున్న కేంద్రాన్ని తరచూ సందర్శించి సలహాలు సూచనలతో తమ విలువైన సేవలు అందించి నందుకుగాను వారంతా కలిసి ఆయన్ని అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీ సీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి, సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య, మద్ది సతీష్, ఆకుల రామకృష్ణ, బల్ల హరికృష్ణ, సుఖమల్ల ఆదిపట్టాభిరామయ్య, మద్ది పట్టాభి, సుంకర కామరాజు, మెర్ల శీను, వెన్నె భీమశంకర్, తెలుగుదేశం నాయకులు, పంచాయతీ కార్యదర్శి ఆర్ వెంకట లక్ష్మీదేవి, కుట్టు మిషన్ టీచర్ తోరాటి వెంకటలక్ష్మి, ఆపరేటర్ పల్ల దివ్య, శిక్షణ పొందిన మహిళలతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈతకోట గ్రామంలో పలువురిపై దాడికి దిగిన పవన్ కల్యాణ్ అభిమానులు

**సామాన్యులపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన కార్యకర్తలు అభిమానులు మండలంలోని పలు గ్రామాల్లో సైలెన్సర్ తీసిన బైకులతో, కత్తులు పట్టుకుని స్వైర విహారం చేశారు. కొన్నిచోట్లా ఫ్లెక్సీ లు అసభ్యకరమైన పదాలతో వేరే వర్గాలను రెచ్చగొట్టే విధంగా ఏర్పాటు చేశారు. చాలా చోట్ల సామాన్యులను ఇబ్బంది పెట్టేవిధంగా ప్రవర్తించారు. దానిలో భాగంగా ఈతకోట గ్రామంలో గౌడ రామాలయం వద్ద సైలెన్సర్లు తీసిన బైకులతో రచ్చ చేస్తుంటే, ఆ గ్రామస్తులు నిలదీసి అడగగా వారిపై నిర్దాక్షిణ్యంగా దాడికి దిగారు. అప్పుడే స్కూల్ కి వెళ్లి తిరిగి వస్తున్న ఒక చిన్న పాప పై రాళ్ళు విసరగా ఆ పాప భుజానికి బలంగా తగిలింది. అలాగే అక్కడున్న ఒక మహిళకు ఆ రాళ్లు గడ్డానికి తగిలి రక్తం ఆగకుండా వచ్చింది. దాడికి దిగిన వారిని ప్రశ్నించినందుకు అక్కడ ఒక యువకుడిపై తల మీద గాయమయ్యేలా దాడి చేశారు. వీరు ముగ్గురిని కొత్తపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స కోసం తరలించారు. గాయపడిన వారిని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు, సినిమా హీరోల పుట్టినరోజు కార్యక్రమాలు జరుపుకోవడం తప్పు కాదు గాని ఇలా జనాన్ని భయభ్రాంతులను చేయడం సామాన్య ప్రజల మీద దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. సైలెన్సర్లు తీసి బైకులతో రచ్చ చేయడం వల్ల ఇళ్లల్లో ఉన్న గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు భయభ్రాంతులకు గురవుతారని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. సామాన్య ప్రజలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పేరు చెప్పి ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడిన ప్రతీ ఒక్కరిని చట్ట ప్రకారం శిక్షించి భవిష్యత్తు లో ఇలాంటి హెయమైన చర్యలకు పాల్పడాలనే ఆలోచన రాకుండా ఉండేలా వారిపై కేసులు పెట్టి, గాయపడిన వారికి న్యాయం చెయ్యాలని పోలీసులను, రాజకీయ నాయకులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఎంపీపీ మార్గాన గంగాధర్ రావు, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్ర రావు, ముసునూరి వెంకటేశ్వరరావు, కొత్తపేట పార్టీ ప్రెసిడెంట్ సాలాది బ్రహ్మాజీరావు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉదయమాణిక్యంలో శ్రీజపాలశీతలీకరణ

-ఘనంగా ప్రారంభించిన శ్రీజ సీఈవో తిమ్మప్ప..

ప్రజా భూమి ,చంద్రగిరి:



యర్రావారిపాలెం మండల కేంద్రంగా ఉదయమాణిక్యంలో పాడి రైతుల అభివృద్ధి దిశగా శ్రీజ కంపెనీ మరో ముందడుగు వేసింది. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన పాలశీతలీకరణ కేంద్రాన్ని కంపెనీ సీఈఓ తిమ్మప్ప ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ.., యర్రావారి పాలెం మండలంలో పాడి పరిశ్రమ అధికంగా ఉన్నందున, పాడి రైతుల కోరిక మేరకు పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటుతో పాల ఉత్పత్తుల నిల్వ, శీతలీకరణ సదుపాయం లభించడం ద్వారా మరింత ఆదాయం కలుగుతుందన్నారు. పాల నాణ్యత కూడా మెరుగవుతుందని, రైతుల అభివృద్ధి, పాలు ఉత్పత్తిలో నాణ్యత పెంపు, స్థానికులకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. భాకారపేట మేనేజర్ కె.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.., పాడి రైతులకు నిత్యవసరమైనటువంటి పశువుల దాన, పశువులకు వైద్య సదుపాయాలు, సబ్సిడీలో పాడి రైతులకు అవసరమైనటువంటి సదుపాయాలను శ్రీజ డైరీ ఆధ్వర్యంలో సమకూరుస్తూ పాటి రైతులకు అండగా ఉంటున్నామని తెలియజేశారు. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలోని ఏరియా టీమ్ ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే యర్రావారిపాలెం పరిధిలోని అనేక మంది మహిళా పాడి రైతులు ఈ కేంద్ర ఆవిష్కరణలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రావారి పాలెం మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కొమ్మక లక్ష్మీదేవి, కూటమి నాయకులు శ్రీజ డైరీ ప్రతినిధులు ప్రొక్యూర్మెంట్ హెడ్ రాజేంద్ర బాబు, హెచ్ఆర్. హెడ్ రవికుమార్, మాన్యుఫాక్చరింగ్ హెడ్ మస్తాన్ రెడ్డి, ఏజీఎం రామనాధం, హెచ్ఆర్. భాస్కర్ రెడ్డి, శ్రీజ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, కట్టి, మురళి, రాజు, తులసీరామ్, యుగంధర్, రామకృష్ణ, రవి, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ: మంత్రి సుభాష్

### రూ.1.89 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన.

ప్రజాభూమి,రామచంద్రపురం.



అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని దశలవారీగా ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం నిధులు వెచ్చించి విశేషంగా కృషి చేస్తుందని, తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడటంతో పాటు పట్టణాలు, గ్రామాలు మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలో 20 అభివృద్ధి పనులకు గాను మంజూరైన రూ. 1.89 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, పైప్ లైన్లు తదితర అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ కెవిఆర్ రాజు, వైస్ చైర్మన్ శివాజీ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ అధికారుల తో కలిసి శంకుస్థాపనలు చేశారు. స్థానిక 3వ వార్డులో 10 లక్షల 59 వేల అభివృద్ధి పనులు, 4వ వార్డ్ లో 7.74 లక్షల నిధులతో, 8వ వార్డులో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల 93 వేల నిధులతో, 5వ వార్డులో 5 లక్షలతో, 6వ వార్డులో 12 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి సుభాష్ తండ్రి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఇతర అధికారులతో భూమి పూజ కార్యక్రమం కొనసాగించారు. 13 వ వార్డులో 11.45 లక్షలు నిధులు, 10 వ వార్డు లో 3. 61 లక్షలు, 9 వార్డులో 3.80 లక్షలు, 16 వ వార్డులో సీసీ రోడ్డు, పైపులైన్ కోసం 13 లక్షలు, అలాగే 17 వార్డులో 4 లక్షల 98 వేలు, 20 వ వార్డులో 12.5 లక్షలు, 19 వార్డులో 15 లక్షలుతో,24 వార్డులో 14.31 లక్షలు,28 వార్డ్ లో 19 లక్షలు, 23వ వార్డులో 4.3 లక్షలు, అదే వార్డులో వాటర్ డ్రైన్ కోసం మరో 5 లక్షలు, 26 వార్డులో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం 15 లక్షలు, 27వ వార్డులో 5 లక్షలతో సిసి రోడ్డు మొత్తం వెరసి రూ. 1.89 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణాల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కూటమి ఏడాది పాలనలో సుమారు రూ.1200 కోట్లు వెచ్చించి గుంతలు లేని రోడ్లు నిర్మించామన్నారు. అలాగే



మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ నిధుల ద్వారా రామచంద్రపురం నియోజవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ దీనావస్థకు చేరుకున్నాయని, అభివృద్ధి, సంక్షేమం ఊసే లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. మంత్రి తండ్రి సత్యం, చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సుభాష్ చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని విభాగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శివాజీ, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, ఏఈలు సునీల్, ప్రభాకర్, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కవల నానాజీ, చందమామ వాసు, ఫణి తేజ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన యువనేత నాగేంద్ర ఆధ్వర్యంలో అట్టహాసంగా పవన్ పుట్టిన రోజు వేడుకలు

**వందమంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ.**

**గజమాలతో మంత్రి సుభాష ,ఇన్చార్జి చంద్రశేఖర్ లకు ఘనసత్కారం.**

ప్రజాభూమి, కాజులూరు




డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన జనం మెచ్చిన నాయకుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు . ఈ మేరకు కాజులూరు పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు వేడుకలు కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో తిరుమల ఫంక్షన్ హాల్ నందు బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సేవలు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఎన్నికల ముందు ప్రతిపక్షాలు పవన్ కళ్యాణ్ విజయాన్ని అడ్డుకోవాలని ఎన్నో ఎత్తులు వేశారని గుర్తు చేశారు. పవన్ 54వ పుట్టినరోజు వేడుకలను తన సమక్షంలో జరగడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయసాధనలో బాగంగా ఆయిన అడుగుజాడల్లో పని చేస్తూ సామాజిక సేవలో మేము సైతం అంటూ ముందుకు వెళుతున్నా మన్నారు. ఓటమి గెలుపు నాకు పునాది అనే బలమైన మాటను పవన్ కళ్యాణ్ జీవితంలో నిరూపణ అయిందని పేర్కొన్నారు..అనంతరం జనసేన యువనేత నాగేంద్ర ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ బర్తడే భారీ కేక్ ను మంత్రి తదితరులు కట్ చేసి కూటమి నేతలకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సుభాష్,పోలిశెట్టి చంద్రశేఖర్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న గుబ్బల యేసు రాజు, తోట కృష్ణ చేతులు మీదుగా నాగేంద్ర సమకూర్చిన సుమారు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ దేగల నాగేంద్ర మంత్రి సుభాష్, చంద్రశేఖర్ లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు ,జనసేన పార్టీ శ్రేణులు ,కూటమి పార్టీకి చెందిన పలువురు నేతలు భారీ




స్థాయిలో తరలివచ్చి పాల్గొన్నారు.అనంతర మండలకేంద్ర మైన కాజులూరుతోపాటు మండలంలో పలు చోట్ల ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన పవన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో సుమారు 70 బైకులతో గొల్లపాలెం నుండి కాజులూరు మీదుగా కుయ్యేరువరకు భారీ బైక్ ర్యాలీతో భయాలు దేరి వెళ్ళి ఆయా చోట్ల జరిగిన పుట్టినరోజు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## సామూహికంగా ఎలుకల నివారణతో నష్టాన్ని నివారించండి :వ్యవసాయ అధికారి అశోక్

ప్రజాభూమి,కాజులూరు



వరి చేలల్లో పంట నష్టాన్ని కలుగజేస్తున్న ఎలుకల నివారణకు రైతులందరూ సామూహికంగా నివారణ చేపడితే పంట నష్ట బారి నుండి బయటపడవచ్చునని కాజులూరు మండలం వ్యవసాయ అధికారి విత్తనాల అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కాజులూరు మండల పరిధిలో గల20 రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ మాట్లాడుతూ కాజులూరు మండలానికి 83 కేజీల బ్రోమోడయోలోన్ ఎలుకల మందు ప్రభుత్వం కేటాయిం చిందని ఆమందును మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులందరూ సామూహికంగా ఎలకల నివారణ చేపడితేనే సమర్థవంతంగా ఎలుకల నివారణ జరుగుతుందని తద్వారా రైతులు ఎలుకల వల్ల కలిగే నష్టాన్ని నివారించ వచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రోమోడయోలోన్ మందును ఉపయోగించి ఎలుకల ఎరను తయారు చేసుకునే విధానాన్ని రైతులకు చేసి చూపించారు. కార్యక్రమంలో ఎక్కువ మంది రైతులు పాల్గొని ఎలుకల మందును తీసుకోవడం జరిగిందని అశోక్ తెలిపారు

## సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయాన్ని బుధవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పంపిణీ చేశారు. లేపాక్షి మండలం కొండూరు పంచాయతీ శ్రీరాములు, శ్రీనివాసులు లబ్ధిదారులకు నాయకుల సమక్షంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తి అని, కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలయితే, కుటుంబం మొత్తం కలత చెందుతుందని భావించి ప్రభుత్వంతో చర్చించి ఆర్థిక సహాయం మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సహాయంతో ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్, లేపాక్షి మండల సమన్వయకర్త ఈ.జయప్ప, కొండూరు సర్పంచ్ సిద్దార్థ్, మాజీ ఎంపీపీ ఆనంద్,మాజీ ఎంపీటీసీలు అశ్వర్థప్ప, నాగరాజు, సిద్దలింగప్ప, మాజీ సర్పంచ్ శివప్ప,తిరుమలేష్, తిమ్మగానిపల్లి నరసప్ప, మల్లికార్జున, వెంకటష్, అనిల్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి కుటుంబాన్ని దత్తత తీసుకున్న జనసేన యువనేత నాగేంద్ర.

**పవన్ కళ్యాణ్ పుట్టినరోజే ఈ నిర్ణయం.**

**సీఎం పి ఫోర్ కార్యక్రమానికి మద్దతుగా నిర్ణయం.**

**కాజులూరులో పలువురు అభినందనలు.**

ప్రజాభూమి, కాజులూరు.

బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర మండల కేంద్రమైన కాజులూరులో ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని హౌరా అనిపించుకున్నాడు. దీంతో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వారితోపాటు నాగేంద్రని పలువురు జనశ్రేణులు కాజులూరు గ్రామ ప్రజలు చేయ్యత్తి మరీ మొక్కి అభినందనలు తెలియజేశారు.మనమంతా శ్రీమంతుడు పేరు వినే ఉంటామ్ శ్రీమంతుడు అంటే సినిమాల్లో మహేష్ బాబునే చూసి ఉంటారు. కానీ అసలైన శ్రీమంతుడు నిన్న మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో డిప్యూటీ సీఎం. కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా. డా.దేగల.నాగేంద్ర (ఎన్నారై)పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాజులూరు గ్రామంలో నివసిస్తున్న

అన్యం గంగరాజు అనే వ్యక్తి (కేన్సర్ వ్యాధితో)ఆరోగ్యం క్షీణించడంతో చనిపోవడంతో కుటుంబానికి పెద్దదిక్కుని కోల్పోయిన ఆ కుటుంబం ఆసరా లేకుండా పోయింది. మృతుడు గంగరాజు కి అమ్మాయి ఉంది ఆమే పేరు అన్యం కృష్ణవేణి తండ్రి చనిపోవడంతో ఈమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని నాగేంద్ర దృష్టికి స్థానిక అభిమానుల ద్వారా తెలుసుకున్న నాగేంద్ర వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు . దీంతో వందలాదిమంది హాజరైన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో నాగేంద్రకు ఒక్కసారిగా అక్కడున్న ప్రజలు జేజేలు కొడుతూ చేతులెత్తి ముక్కు మరి అభినందించారు. అలాగే భవిష్యత్తులో అన్యం గంగరాజు వాళ్ల కుటుంబానికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా నేను విన్నాను, నేనుఉన్నాను, నేను చూసుకుంటాను. అని అన్యం కృష్ణవేణి వారి కుటుంబాన్ని దత్తత తీసుకోవడం జరిగింది. దీంతో అన్యం గంగరాజు వాళ్ళ కుటుంబ సభ్యులు. ఎంతో సంతోషించారు.నిజమైన శ్రీమంతుడంటే ఈ దేగల నాగేంద్రే అని (రంగామిత్రమండలి )సభ్యులు మరియు గ్రా ప్రజలు ఈసందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్న జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమాని మద్దతుగా తాను ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని నాగేంద్ర పేర్కొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram ,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677